## సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ



2 లో



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 4 | జనవరి | 2025 | పేజీలు : 21


## ఓసి త్రీలో కాంట్రాక్ట్ కార్మికుల
# అరణ్య రోదన



- నిబంధనలకు తిలోదకాలు ఉత్పత్తి పైనే దృష్టి
- ఓసి త్రీ లో రక్షణ చర్యలు శూన్యం
- చోద్యం చూస్తున్న సింగరేణి అధికారులు
- ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులను డ్రైవర్లుగా నియామకం
- ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తున్న కాంట్రాక్టు కంపెనీ యాజమాన్యం
- టిప్పర్ ప్రమాదంతో కదిలిన అధికార యంత్రాంగం
- ఓసి త్రీని సందర్శించిన డీజీఎం సేఫ్టీ కే హెచ్ గుప్త,

2 లో



## దేవుడి ఆదాయానికి
# శఠగోపం!

ఆలయానికి వచ్చే కానుకలు

అక్రమార్కుల జేబుల్లోకి

వివాదాస్పద మవుతున్న

కాటారం సబ్ డివిజన్

ఆలయాలు

కాటారం, జనవరి 03, మేజర్ సూర్య న్యూస్: ఆలయానికి వచ్చే ఆదాయంపై కొందరు అక్రమార్కులు కన్నేశారు ప్రతిఏటా భక్తి భావాన్ని చూపుతూ ఎవరికీ అనుమానం రాకుండా స్వామివారికి చెందే ఆదాయాన్ని కాజేస్తున్నారు. ఈ తతంగం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ పరిధిలోని ఆలయాల్లో చోటుచేసుకుంది. మా సొంత పైసల తోనే ఆలయాలను నిర్మించామని వ్యవస్థాపకులు అనే పేరు మిగతా 2లో..

## స్మశానంలో అస్థికలకు
# రక్షణ కరువు..!

నర్సంపేటలో వరుస ఘటనలు

తీవ్ర మనోవేదనకు గురౌతున్న బాధిత కుటుంబాలు



2 లో

# ఏడాది దాటింది ఎంతకాలం నిరీక్షించాలి

పేదల గోస పట్టని ప్రభుత్వం

డబుల్ ఇళ్ల పంపిణీ లో అధికారుల నిర్లక్ష్యం

ప్రభుత్వం స్పందించకపోతే ఆమరణ దీక్ష చేస్తా

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

డబుల్ ఇండ్లు పంపిణీ చేయాలని ఒక్కరోజు దీక్ష

4 లో



## సింగరేణి ఓసి -3లో ఘోర ప్రమాదం



వెనకవైపు నుండి మరో టిప్పర్ ను ఢీ కొట్టడంతో ప్రమాదం

డ్రైవర్ కు తీవ్ర గాయాలు

హుటా హుటిన హైదరాబాద్ కు తరలింపు

రోడ్డున పడ్డ నిరుపేద డ్రైవర్ కుటుంబం

2 లో



## దేవుడి ఆదాయానికి శఠగోపం.!?

మొదటి పేజీ తరువాయి..

చెప్పుకునే కొందరు అక్రమార్కుల వ్యవహారం ఎట్టకేలకు బయటపడడంతో ఆలయానికి వచ్చే భక్తులు, స్వాముల మధ్య వాగ్వివాదం జరిగినట్లు సమాచారం. ఈ మధ్యకాలంలో ఆధ్యాత్మికతకు మంచి పేరుగా అయ్యప్ప స్వామి దేవాలయాలు ఎంతో నిష్ఠగా నమ్మే ఆలయాలుగా పేరొందుతున్నాయి. అలాంటి ఈ ఆలయం పై కొంతమంది వ్యవహార శైలి వివాదాస్పదంగా మారిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి ఈ విషయంలో దేవదాయ శాఖ అధికారులు కూడా కన్నెత్తి చూడకపోవడం విమర్శలకు తావిస్తుంది. ప్రతి ఏటా వచ్చే లక్షల్లో ఆదాయం వారి జేబులోకే వెళుతుందనే ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. స్వామివారికి అన్నితమై సేవ చేస్తున్నామనే పేరుతో ఏడాది కాలంలో వచ్చే ఆదాయాన్ని సైతం తామే అనుభవిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఆలయానికి వచ్చే ఆదాయంతో భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో కానీ ఆలయాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దడంలో కానీ దృష్టి పెడితే బాగుండేదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## స్మశానంలో అస్థికలకు రక్షణ కరువు..!

### నర్సంపేటలో వరుస ఘటనలు.

### తీవ్ర మనోవేదనకు గురౌతున్న బాధిత కుటుంబాలు



నర్సంపేట, జనవరి 3, మేజర్ న్యూస్ ( సూర్య): నర్సంపేట పట్టణంలోని స్మశానవాటికలో విచిత్ర సంఘటన చోటుచేసుకుంది. నదిలో కలపడానికి చిన్న ముంతలో భద్రపరిచే అస్థికలు మాయం అవుతుండటం కలకలం రేపుతోంది. దహన సంస్కారాల అనంతరం దినాల రోజు సదరు వ్యక్తుల అస్థికలను జాగ్రత్తగా భద్రపరిచి నదిలో కలవడం ఆనవాయితీగా వస్తున్న సంగతి తెలిసిందే. తమ స్తోమతను బట్టి అస్థికలను గోదావరి (కాళేశ్వరం), గంగా (కాశీ) వంటి వివిధ నదుల్లో కలపడం వల్ల చనిపోయిన వారి ఆత్మ తృప్తి చెందుతుందన్న నమ్మకం . ఇదిలా ఉండగా తమ ఆప్తులు కోల్పోవడం బాధ ఒకవైపు ఉండగా మరోవైపు భద్రపరిచిన వారి అస్థికలు మాయం అవుతుండటం వారిని మరింత కలవర పెడుతుంది.నర్సంపేట పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా గల మాదన్నపేట గ్రామానికి వెళ్లే వైపుగా స్మశాన వాటిక ఉన్నది. ఇందులో అస్థికలు భద్రపరిచిన ముంతలు పగలగొట్టేస్తున్న ఆనవాళ్లు చూసి,ఏమీ చేయలేని పరిస్థితిలో తీవ్ర నైరాశ్యానికి లోనవుతున్నారు.పోలీస్ స్టేషన్ కి కూత వేటు దూరంలో ఉన్న ఈ స్మశాన వాటిక చుట్టూ బెల్ట్ షాపులతో సహా, గుడుంబా విక్రయం జరుగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే తాగుడుకు బానిసైన వాళ్ళు చేస్తున్న పనేనని చర్చ జరుగుతోంది. ఏదేమైనా చనిపోయిన వ్యక్తి చివరి కార్యం కాస్త ఇలా అవుతుండటం స్థానికులను సైతం మనోవేదనకు గురయ్యేలా చేస్తోంది. ఈ ఘటనపై అధికారులు స్పందించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



### ఓసి త్రీలో కాంట్రాక్ట్ కార్మికుల

# అరణ్య రోదన

భూపాలపల్లి సూర్య ప్రతినిధి/గణపురం జనవరి 03 మేజర్ న్యూస్: ఓసి త్రీ లో కాంట్రాక్టు కార్మికుల అరణ్య రోదనలు మిన్నంటుతున్నాయి. నిరుద్యోగ సమస్యను ఆసరాగా చేసుకునే సంబంధిత కాంట్రాక్ట్ కంపెనీ యాజమాన్యం వారి జీవితాలతో చెలగాటాలాడుతున్నారు. ఓసి త్రీ లో ముఖ్యమైన విభాగం బొగ్గు, మట్టి తరలించే టిప్పర్ల ది కాగా వాటిని నడిపే డ్రైవర్లకు అగ్నిపరీక్ష పెడుతున్నారు. ఓసి లో పనిచేసే సూపర్వైజర్లు డ్రైవర్లకు టార్గెట్ పెట్టి ఇన్ని ట్రిప్పులు పూర్తి చేయాలని ఆదేశిస్తూ వెంటపడడంతో డ్రైవర్లు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా ఓసి ఆవరణలో పని స్థలాల వద్ద సరైన రక్షణ చర్యలు లేకపోవడం ప్రమాదాలకు కారణం అవుతుంది. శుక్రవారం రెండు టిప్పర్లు ఢీకొనడంతో జరిగిన ప్రమాదంలో అన్వర్ అనే డ్రైవర్ తన కాలును కోల్పోవాల్సి వచ్చింది. డ్రైవర్లకు విధుల్లో ఉన్న సమయంలో కనీసం ఒక గంట కూడా విరామం లేకుండా పని చేయిస్తున్నారు. సంబంధిత కాంట్రాక్ట్ కంపెనీ యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ప్పటికీ సింగరేణి ఉన్నతాధికారులు చోద్యం చూస్తున్నారు తప్ప రక్షణ చర్లపై దృష్టి సారించడం లేదు.

**ఇతర రాష్ట్రాలకు చెందిన డ్రైవర్ల నియామకం**

ఓసి త్రీ లో కాంట్రాక్ట్ కంపెనీ తీసుకునే నిర్ణయాలు విస్మయానికి గురిచేస్తాయి. మొదట ఓసి త్రీ ప్రారంభ సమయంలో సింగరేణి అధికారులు వాగవతలి గ్రామాల్లో తిరిగి గని ప్రారంభమయ్యాక ఈ ప్రాంత యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తూ నమ్మబలికారు. అనంతరం కాంట్రాక్టర్ కు ఓసి త్రీ ని అప్పగించడంతో అతను ఆంధ్ర ప్రాంతానికి చెందిన వందలాదిమంది కార్మికులను తక్కువ వేతనానికి పిలిపించి పనులు చేస్తున్నారు.

**ఇతర రాష్ట్రాల నుండి డ్రైవర్ల నియామకం**

తక్కువ వేతనానికి ఇతర రాష్ట్రాల నుండి యువకులను రప్పించి వారికి డ్రైవింగ్ రాకున్నా ఓసీ త్రీ లోనే కొద్ది రోజులపాటు ట్రైనింగ్ ఇప్పించి



అనుభవం లేకున్నా టిప్పర్లపై డ్రైవర్లుగా నియమిస్తుండడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఏర్పడుతుంది. ఇంత జరుగుతున్న సింగరేణి అధికారులు మాత్రం సేఫ్టీ పై దృష్టి సారించడం లేదు. అధికారుల తీరుపై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

**ఓసి త్రీని సందర్శించిన డీజీఎం సేఫ్టీ కే హెచ్ గుప్త.**

శుక్రవారం టిప్పర్లు ఢీకొట్టడంతో డ్రైవర్ అన్వర్ కు తీవ్ర గాయాలయిన విషయం తెలుసుకున్న సింగరేణి డీజీఎం సేఫ్టీ కే హెచ్ గుప్త, భూపాలపల్లి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్రెడ్డిలు ఓసి దీని సందర్శించి ప్రమాదానికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన తీరును సంబంధిత అధికారుల ద్వారా సమాచారం సేకరించారు.



## సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ



కమలాపూర్ జనవరి 03 మేజర్ న్యూస్ సూర్య : ప్రజాస్వామ్యంలో పత్రికలు ప్రజా గొంతుకను బలంగా వినిపించాలని ఎమ్మార్వో సురేష్,ఎంపీడీవో గుండె బాబు,సీఐ హరికృష్ణ అన్నారు. శుక్రవారం సూర్య దినపత్రిక 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు చేరవేస్తూ పరిష్కారానికి కృషి చేయాలని ఆ దిశగా సూర్య దినపత్రిక ముందుకు సాగాలని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో పత్రికల పాత్ర కీలకమన్నారు. సూర్య దినపత్రిక వాస్తవ కథనాల ద్వారా ముందుకు వెళ్తూ ఉన్నత స్థానానికి ఎదగాలని వారు ఆకాంక్షించారు.

## సింగరేణి ఓసి -3లో ఘోర ప్రమాదం

### వెనకవైపు నుండి మరో టిప్పర్ ను ఢీ కొట్టడంతో ప్రమాదం

### డ్రైవర్ కు తీవ్ర గాయాలు

### హుటా హుటిన హైదరాబాద్ కు తరలింపు

### గాయపడ్డ డ్రైవర్ కాలు తొలగించిన వైద్యులు

### రోడ్డున పడ్డ నిరుపేద డ్రైవర్ కుటుంబం



గణపురం రూరల్, జనవరి 03 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని సింగరేణి ఓసి -3 ప్రాజెక్టులో శుక్రవారం తెల్లవా రుజామున ఘోర ప్రమాదం జరిగింది .మట్టి లోడుతో వెళ్లిన వోల్వో టిప్పర్ వాహనం డంపింగ్ పై అన్ లోడ్ చేసి క్వారీ లోకి వెళుతున్న క్రమంలో దుమ్ము లేవడంతో ముందు వెళ్తున్న వాహనం కనబడకపోవడంతో వెనుక నుండి బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వోల్వో డ్రైవర్ అన్వర్ కు తీవ్ర గాయా లయి క్యాబిన్ లోనే ఇరుక్కొని సుమారు గంటపాటు నరకయాతన అనుభవించా డు. వెంటనే స్థానిక సిబ్బంది సింగరేణి అధికారులకు సమాచారం అందించడంతో జెసిబి, క్రేన్ గ్యాస్ కట్టర్ సహాయంతో డ్రైవర్ అన్వర్ ను బయటికి తీశారు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన డ్రైవర్ అన్వర్ ను స్థానిక సింగరేణి ఏరియా హాస్పిటల్ తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ లోని ప్రవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో డ్రైవర్ అన్వర్ కు ఎడమ కాలు తెగిపడిపోవడంతో పాటు శరీరంలో పది చోట్ల ఎముకలు విరిగినట్లు సమాచారం. అతని కాలు కూడా తొలగించినట్లు అధికారులు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన అన్వర్ కాలు తొలగించడంతో అతని కుటుంబ పరిస్థితి దయనీయంగా మారింది. డ్రైవర్ కుటుంబాన్ని సింగరేణి యాజమాన్యం ఆదుకోవాలని స్థానిక డ్రైవర్లు కోరుతున్నారు.



## చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

### తహసిల్దార్ నాగరాజు

నర్సింహులపేట జనవరి 3 సూర్య మేజర్ న్యూస్: చదువుల తల్లి సావిత్రిబాయి పూలే193వ జయంతి వేడుకలు తహసిల్దార్ నాగరాజు. శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం తహసీల్దార్ నాగరాజు మాట్లాడుతూ తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు, దళిత, బహుజన స్త్రీ జనోద్ధరణకు కృషిచేసిన వీరవనిత సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆ మహనీయురాలికి ఇవే మా ఘన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలోఆర్ ఐ అఖిల్, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్



నర్సింహుల పేట, జనవరి 3 సూర్య మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమీషన్ సభ్యుడు మాలోత్ నెహ్రూ నాయక్. శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్.

## ఘనంగా సావిత్రి బాయ్ పూలే జయంతి



నెక్కొండ జనవరి 3 సూర్య మేజర్ న్యూస్: నెక్కొండ మండలం కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో శుక్రవారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతిని ఘనంగా నిర్వహించారు. జయంతి ఉత్సవాలలో శ్రీనిధి డిస్ట్రిక్ట్ రీజినల్ మేనేజర్ సైదిరెడ్డి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రజాసంఘాల నాయకులు సావిత్రిబాయి పూలే చేసిన సేవలను కొనియాడారు. భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు గా మహిళలకు విద్యాభ్యాసం అవసరం లేదన్న సమయంలో అనేక అవరోధాలను ఎదుర్కొని విద్యాభ్యాసం చేయించి,మహిళలను అనేక విధాలుగా తీర్చిదిద్దారన్నారు. సావిత్రిబాయి పూలేను మహిళలు ఆదర్శంగా తీసుకొని చైతన్యవంతంగా ముందుకు సాగాలన్నారు, ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి యాకయ్య మాదిగ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఈదునూరి వెంకన్న మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి కొమ్ము కార్తీక్ మాదిగ, ఏపీఎం బి శ్రీనివాస్,భారతి మండల సమైక్య అధ్యక్షురాలు మార్త లావణ్య, శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ లావణ్య, సిఓఏ పోశాల ఏకాంబరం, మహిళా ప్రతినిధులు అందే అనురాధ, స్వాతి,చీకటి రజిత, వరలక్ష్మి, తోట మమత, రాధిక, స్రవంతి, రమాదేవి, శిరీష, కోమల తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం చెక్కును అందచేసిన చల్లా

గీసుగొండ జనవరి 3 మేజర్ న్యూస్ (సూర్య): పార్టీ కోసం కష్టపడే కార్యకర్త అకాల మరణం చెందితే వారి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే సదుద్దేశంతో కేసీఆర్ భీమా సదుపాయం కల్పించారని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త దౌడు బాబు ప్రమాదవశాత్తు ఇటీవలే మరణించగా అయన భార్య శారదకి కేసీఆర్ ప్రవేశ పెట్టిన పార్టీ సభ్యత్వం 2 లక్షల రూపాయల భీమా చెక్కును పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి శుక్రవారం హనుమకొండలోని ఆయన నివాసంలో అందజేశారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాజకీయ పార్టీ కూడా కార్యకర్తలకు భీమా సదుపాయం కల్పించలేదని అన్నారు.మొదటగా బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్తకు భీమా సదుపాయం కల్పించడం జరిగిందన్నారు.పార్టీ కోసం కష్టపడే కార్యకర్త అకాల మరణం చెందితే వారి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే సదుద్దేశంతో కేసీఆర్ భీమా సదుపాయం ప్రవేశ పెట్టారని తెలిపారు. అదేవిధంగా పార్టీ పటిష్టత కోసం కృషిచేస్తున్న ప్రతి కార్యకర్తను కంటికిరెప్పలా కాపాడుకుంటానని,వారికి అండగా ఎల్లపుడు ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు పోలీస్ ధర్మారావు,చల్లా



వేణుగోపాల్ రెడ్డి,పుండ్రు జైపాల్ రెడ్డి,గుర్రం రఘు,బోడకుంట్ల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల్లో వెల్లు విరిసిన సేవా భావం

## గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు సహాయం



వెంకటాపురం నూగూరు జనవరి 3 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ, ఖమ్మం వారు వెంకటాపురం మండల పరిధి లోని టేకులబోరు, మంగవాయి, ముక్కునురుపాలెం, రామచంద్రపురం, మొర్రవానిగూడెం, ఆలూబక, బర్రె బొంద , ఎదిర గ్రామాలలోనీ జి యస్ యస్ చైల్ కేర్ సెంటర్ నీ 800 మంది నీరు పెద విద్యార్థిని విద్యార్థులకు, దుప్పట్లు, జంతికలు, పేస్ట్ లు, బ్రష్ లు, సబ్బులు, పెన్నులు, పౌడర్, ఆటబొమ్మలు, తినుబండారాలు, గిఫ్ట్ ప్యాకెట్స్ లను మొర్రవానిగూడెంలోని చైల్ కేర్ సెంటర్లో ప్రధానోపాధ్యాయులు జజ్జరి నాగేశ్వరరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేయడం చాలా సంతోషకరమని ఇటువంటి సహాయాన్ని అందిస్తున్నటువంటి ప్రత్యేక అభినందనలు తెలియ జేశారు . మారుమూల గిరిజన గ్రామాలలో పేద పిల్లలకు సహాయం చేయడా నికి ఇటువంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని సమస్త నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సిబ్బంది ,మురళీధర్ రెడ్డి , సతిష్ జీ యస్ యస్ చైల్ కేర్ సెంటర్ సిబ్బంది ముర్రం రాజేష్, ముర్రం రజిని , పున్నాం ఆంజనేయులు, కాల ఉదయ్,కొర్శ జ్యోతి పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# అణగారిన వర్గాల జీవితాలలో వెలుగును నింపిన త్యాగశీలి సావిత్రిబాయి పూలే

## కెవిపిఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

నర్సింహులపేట జనవరి 3 సూర్య మేజర్ న్యూస్: శుక్రవారం మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కెవిపిఎస్ జిల్లా నాయకులు మందుల యాకూబ్ మాట్లాడుతూ సావిత్రిబాయి బతికినంతకాలం అందరికీ విద్యా వైద్యం, సమాన అవకాశాల కోసం తన జీవితాన్ని ధారబోశారు. ప్రకృతి వనరులు ప్రజలందరికీ అందాలని కోరుకున్నారు. కానీ, నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పాలకులు ఆమె ఆశయాలకు విరుద్ధంగా విద్యను సంతలో సరుకుల్లా అమ్ముకుం టున్నారు. అందుకు



మోడీ తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యావిధానమే సజీవ సాక్ష్యం. ఎలాంటి రిజర్వేషన్లు లేకుండా డబ్బున్న కొందరికి ఉన్నత విద్యను కట్టబెట్టడం, ఇందులో అణగారిన పేదలకు చదువులు అందకుండా చేసే కుట్ర దాగుంది. యూనివర్సిటీలను కూడా ప్రయివేటుపరం చేయడం, పాఠ్యాంశాల్లోనూ మూఢాచారాలను జొప్పించడం, విద్యార్థులపై అశాస్త్రీయ భావజాలన్ని రుద్దడం శరవేగంగా అమలు చేస్తున్నారు. అలాగే దేశ సమైక్యత, సమగ్రతలకు భంగం కలిగిస్తూ ప్రజల మధ్య చిచ్చుపెడుతున్నారు. ఆర్థిక సంక్షోభం వల్ల ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తిని ఒక క్రమపద్ధతిలో పక్కదోవ పట్టిస్తూ పబ్బం గడుపుకుంటున్నారు. నిరుద్యోగం, ఉపాధి, వ్యవసాయ సంక్షోభం, కార్మికులకు కనీస వేతనాలు, పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ, ఎస్సీ ఎస్టీ సబ్ప్లాన్ చట్టం వంటి అనేక సమస్యల నుండి ప్రజల దృష్టిని మరల్చుతున్నారు. ఇప్పుడు 'ఒకే దేశం ఒకే ఎన్నిక' పేరు తో ఫెడరల్ స్ఫూర్తికి తూట్లు పొడుస్తూ రాజ్యాంగ పునా దులను దెబ్బతీస్తున్నారు. కార్పొరేట్ శక్తులకు రాయితీ లిస్తూ పేద ప్రజలపై పన్నుల భారం మోపు తున్నారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విద్యా, వైద్యం ప్రభుత్వ సంక్షేమ రంగంలోనే ఉండాలని చెప్పారు. భారతీయులందరికీ సమాన ఉన్నత విద్య అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. కానీ నేడు దేశాన్ని కార్పొరేట్ శక్తులు ఏలుతున్నాయి. ప్రజలెన్నుకున్న పాలకులే వారికి మేలు చేసే చట్టాలు తీసుకొస్తున్నాయి. అందుకే సావిత్రిభాయి పూలే స్ఫూర్తితో ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల్ని ప్రతిఘటించాలి. ప్రజల్ని చైతన్యపరచాలి. సావిత్రిబాయి పూలే జయంతి, వర్ధంతి సందర్భంగా ఆమె ఫొటోకు దండ వేసి ఆమె ఆశయాలను అంతం చేసే ఏలికలున్న సమాజం మనది. కాషాయపు కుట్రల్ని తిప్పికొట్టాలి. అందుకుగాను సావిత్రిభాయిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో సురేష్ అనీల్ అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఖోఖో టోర్నమెంట్ ఆట స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

### ఖో ఖో కోచింగ్ క్యాంపు ను ప్రారంభించిన డీఈవో జ్ఞానేశ్వర్



గీసుగొండ జనవరి 3 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలో ఈ నెల 8వ తేది నుండి 11 వరకు జరగనున్న రాష్ట్రస్థాయి సీనియర్స్ ఖో ఖో టోర్నమెంట్ ఆట స్థలాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టోర్నమెంట్ కు వచ్చే క్రీడాకారులకు అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, ఆట స్థలంలో క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.అనంతరం క్రీడా మైదానంలో వరంగల్ ఉమ్మడి జిల్లా స్థాయి ఖో ఖో కోచింగ్ క్యాంపును వరంగల్ డీఈవో జ్ఞానేశ్వర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పట్టాభి,జిల్లా కాంగ్రెస్ నాయకులు వీరగోని రాజకుమార్,వరంగల్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తోట శ్యాం ప్రసాద్,వరంగల్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కైలాస్ యాదవ్,డిఎస్ఎ కోచ్ రాజారపు రమేష్,వరంగల్ జిల్లా పింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సుర కుమారస్వామి,టీచర్ విఠోబ,శ్రీనివాస్ పీడి తదితరులు పాల్గొన్నారు.ఈ కోచింగ్ క్యాంపులో పురుషులు 22 మంది,స్త్రీలు 22 మంది, కోచ్ మేనేజర్స్ పాల్గొన్నారని క్యాంపు ఇన్చార్జ్ కోట రాంబాబు,బొజ్జం రంజిత్ తెలిపారు.

## విద్యుత్ ఉప కేంద్రాల స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



గీసుగొండ జనవరి 3 మేజర్ న్యూస్ (సూర్య)ఈనెల 5వ తేదీన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గీసుగొండ మండలంలోని గొర్రెకుంట ,మొగిలిచర్ల, విశ్వనాథపురం గ్రామాల్లో రూ.8.32 కోట్ల తో విద్యుత్ ఉప కేంద్రాలను ప్రారంభించనున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఉపకేంద్రాల స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో గీసుగొండ తహసిల్దార్ ఎం.డి రియాజుద్దీన్, సంబంధిత శాఖ అధికారులు,జిల్లా కాంగ్రెస్ నాయకులు కొండేటి కొమరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



హనుమకొండ ప్రతినిధి, జనవరి 03, మేజర్ న్యూస్ సూర్య: దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.హనుమకొండ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరావగా, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, తదితరులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించిన నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన మహిళా ఉపాధ్యాయులను శాలువాలు, జ్ఞాపికలతో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ తదితరులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కుడా ఛైర్మన్ ఇనగల వెంకట్రాంరెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, డీఈవో వాసంతి, మహిళా ఉపాధ్యాయులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.





## ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలి

### విధుల్లో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు

### రోగులకు వైద్యులు నిత్యం అందుబాటులో ఉండాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగాం అర్బన్, జనవరి 03, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలని విధుల్లో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోస్టర్ ప్లాన్ ప్రకారం అన్ని ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల్లో వైద్యులు సమయానుగుణంగా అందుబాటులో ఉండాలని, వైద్య సేవల పట్ల అలసత్వం వహిస్తే సహించేది లేదని తెలిపారు. వైద్యులు, సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్ విధానాన్ని నిత్యం పర్యవేక్షించాలని, సీసీ కెమెరాల పనితీరును సరి చూసు కోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిర్దేశిత లక్ష్యాల వారీగా సాధారణ ప్రసవాల సంఖ్యను మరింతగా పెంచాలని, సాధారణ ప్రసవాల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. వైద్యాధికారులు పనితీరును మెరుగుపరచాలని సూచించారు.సబ్ సెంటర్ సిబ్బంది, వైద్యులతో ప్రతి పదిహేను రోజులకోసారి సమీక్ష సమావేశాలు నిర్వహించాలని, ఎన్సీడీ కేసుల్లో స్క్రీనింగ్ పూర్తిచేసి, జనవరి 25 లోగా తుది నివేదికను సమర్పించాలని పేర్కొన్నారు. ఎన్టీఈపీ కేసుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ప్రగతి సాధించాలని, ప్రత్యేక అధికారిని పీఓగా నియమించాలని ఆదేశించారు. ఆర్బీఎస్కేల ద్వారా మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి, ఆర్థోపెడిక్, పిడియాట్రీషియన్ కేసులపై మొదటి ప్రాధాన్యతగా శ్రద్ధ వహించాలని, రక్త నమూనా పరీక్షలను ఎక్కువగా పెంచాలని చెప్పారు. ఔషధాల నిల్వలు సరిపడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమీక్ష సమావేశంలో డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ రావు, ప్రోగ్రామింగ్ అధికారి రవీందర్ గౌడ్, సూపరింటెండెంట్ లు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ప్రోగ్రామింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏడాది దాటింది ఎంతకాలం నిరీక్షించాలి

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 03 మేజర్ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటింది అయినప్పటికీ భూపాలపల్లిలో డబుల్ ఇండ్లు పంపిణీ చేపట్టడం లేదని పేదల గోస ప్రభుత్వానికి పట్టదా అని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన డబుల్ ఇండ్లను లబ్ధిదారులకు పంపిణీ చేయాలని ఒక్క రోజు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగత 13 నెలలుగా ఎదురుచూస్తూ, పనిచేస్తే పొట్టనిండే పేదలు గూడు కోసం కడుపు కాల్చుకుంటూ చేస్తున్న నిరసన దీక్షకు మద్దతుగా ప్రధాన ప్రతిపక్ష పార్టీగా నిరసన దీక్ష చేపట్టామని ఆయన అన్నారుప్రజాస్వామ్యంలో చట్టాలను చేసే బాధ్యత పార్లమెంట్,శాసనసభకు ఉంటుందని ఆ చట్టాలను అమలు చేసే బాధ్యత జిల్లా కలెకర్ అడ్మినిస్ట్రేషన్ అధికారిగా ఆయనకు బాధ్యతలు ఉంటాయని కానీ ఈ రోజు ఏమి జరుగుతుందని అధికారులు బాధ్యతతో పని చేయడం లేదన్నారు.స్వయంగా జిల్లా కలెక్టర్ ని కలిసి అర్హులైన పేదలను గుర్తించి డబుల్ బెడ్ రూం ఇళ్ళను పంపిణీ చేయాల్సిందిగా విజ్ఞప్తి చేయడం






జరిగిందన్నారు.పేదలు వారి ఇంటి కోసం ధర్నా చేస్తున్నారని ఇంటి కిరాయి కట్టుకోలేక బాధపడుతున్నారనివారికి వెంటనే ఇళ్ళ పట్టాలను అందించి వారికి న్యాయం చేయాలని చెప్పిన అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ప్రస్తుత ఎమ్మెల్యే ఈ అంశాన్ని పట్టించుకోవడంలేదని వారి పార్టీ కండువా కప్పుకుంటెనే పనులు చేసే పరిస్థితి కనిపిస్తుందన్నారు మేము అధికారంలో ఉన్నపుడు ఎవరిని ఇబ్బంది పెట్టలేదనీ కక్ష్య చర్యలు చేయలేదని మా పార్టీ మీ పార్టీ అని చూడలేదనీ ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారానికి కృషి చేశామని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి గ్రామ స్థాయి లీడర్ వరకు కక్షతో పరిపాలన చేస్తున్నారని గండ్ర విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల పక్షాన గళమెత్తి,నిలదీస్తామని అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజలకు ప్రభుత్వానికి అధికారులకు వారధిగా నిలిచే పత్రిక 'సూర్య'

## '2025' సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన పలు శాఖల అధికారులు ప్రవేట్ విద్యాసంస్థల అధినేతలు

పరకాల రూరల్ జనవరి 3 మేజర్ న్యూస్: ప్రజలకు ప్రభుత్వానికి అధికారులకు వారధిగా నిరుస్తూ ప్రజా సమస్యలపై కథనాలు ప్రచురిస్తున్న పత్రిక సూర్య దిన పత్రిక అని పరకాల నడి కూడ మండలాల పలు శాఖల అధికారులు ప్రైవేట్ విద్యాసంస్థల అధినేతలు కొనియాడారు. శుక్రవారం పరకాల రూరల్ రిపోర్టర్ బాలరాజు ఆధ్వర్యంలో రెండు మండలాల ప్రభుత్వ పలు శాఖల అధికారుల ప్రవేట్ విద్యాసంస్థల యజమాన్య చేతుల మీదుగా '2025' నూతన సూర్య దినపత్రిక









క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 సంవత్సరంలో సూర్య దినపత్రిక ప్రజా సమస్యలపై కథనాలు ప్రచురిస్తూ ప్రభుత్వానికి చేరవేస్తూ అధికారులకు అండగా నిలవాలని ప్రవేట్ విద్యా సంస్థలలో చేసే కల్చరల్ ప్రోగ్రామ్స్ ప్రచురించాలని దినపత్రిక యజమాన్యానికి పాఠకులకు పాత్రికేయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.





# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి,జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ నాబార్డు ద్వారా రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు వ్యవసాయ డ్రోన్ లు

జఫర్ గడ్,(లింగాల గణపురం) జనవరి 3 మేజర్ న్యూస్ సూర్య: శుక్రవారం, వ్యవసాయ రంగంలో కూలీల కొరతను అధిగమించే దిశగా నేలతల్లి జాఫర్గడ్ రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు నాబార్డు ద్వారా మంజూరైన రెండు వ్యవసాయ డ్రోన్ లను లింగాల ఘనపురం మండలంలోని వనపర్తి గ్రామ పంచాయతీలో నిర్వహించిన డ్రోన్ ల ఆవిష్కరణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి శాసనసభ్యులు కడియం శ్రీహరి ముఖ్య



అతిథిగా పాల్గొని, ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనా బార్డు తెలంగాణ ప్రాంతీయ కార్యాలయం, వరంగల్ క్లస్టర్ సహకారంతో దాదాపు 10 మంది డ్రోన్ పైలట్ ను 54.5 లక్షల ఆర్థిక సహకారాన్ని అందించి, ప్రతి ఒక్క డ్రోన్ పైలట్ కు 12 రోజుల శిక్షణ ఇప్పించడం



జరిగిందని, ఈ శిక్షణ ఎన్ఐపీహెచ్ఎం రాజేంద్రనగర్ లో మారుల్ డ్రోన్స్, సద్గురు ఫౌండేషన్ ద్వారా నాబార్డు ఏర్పాటు చేసిందన్నారు.శిక్షణ కార్యక్రమం తర్వాత వనపర్తి గ్రామ పంచాయతీకి చెందిన నేలతల్లి రైతు ఉత్పత్తిదారుల సంఘం, జాఫర్గడ్ రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు నాల్ కిసాన్ అనే సంస్థ ద్వారా ఒక్కొక్క డ్రోన్ కు సుమారు రూ. 7.25 లక్షలు మంజూరు చేయడం



జరిగిందన్నారు. అందులో బ్యాంకు రుణం సుమారు రూ. 6 లక్షలు, రూ. 1.25 లక్షలు రైతు ఉత్పత్తిదారుల సంఘాల వాటా కలిగి ఉందన్నారు.ఈ డ్రోన్ ల వల్ల సుమారు 30 శాతం పురుగుమందుల ఆదా అవుతుందన్నారు. అంతేకాక, క్యాన్సర్, ఇతర చర్మవ్యాధుల నుంచి రైతులకు ఉపశమనం ఉంటుందన్నారు.ఒక్కో డ్రోన్ సుమారు 20 ఎకరాల వరకు పిచికారీ చేసే సౌకర్యం కలిగి ఉందని, రైతు ఉత్పత్తిదారుల సంఘంలో ఉన్న రైతులకు కస్టమ్ హైరింగ్ (అద్దెకు) రూపంలో ఒక ఎకరానికి రూ. 400 – 500 డ్రోన్ లను అద్దెకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఏఓ రామారావు నాయక్, ఏజీఎం నాబార్డు ఎల్. చంద్ర శేఖర్, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవో గోపీరాం, తహసీల్దార్ రవీందర్, స్పందన, పంట స్వచ్ఛంద సంస్థలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఛైర్మన్ లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## పాత కలెక్టర్ క్యాంప్ కార్యాలయాన్ని పరిశీలించిన వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల, ఎమ్మెల్యే నాయిని



హనుమకొండ, డిసెంబర్ 03, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ సుబేదారి లోని పాత కలెక్టర్ క్యాంప్ కార్యాలయాన్ని శుక్రవారం వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే లు సందర్శించి కార్యాలయం తో పాటు చుట్టూ ఉన్న పరిసరాలను పరిశీలించారు. క్యాంప్ కార్యాలయాన్ని హెరిటేజ్ భవనంగా 'కుడా' ఆధ్వర్యంలో ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేసే దిశగా భవనాన్ని మరమ్మత్తు పనులు చేయించి అందుబాటులోకి తీసుక రావడానికి గల అవకాశాలను గురించి అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# శీతాకాలం వసతి గృహాలలో పిల్లలకు ఇబ్బంది లేకుండా చూడాలి

### -జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 3,మేజర్ న్యూస్ (సూర్య): శీతా కాలం నేపథ్యంలో అన్ని వసతి గృహాలలో చదువు కుంటున్న పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ మండలాల ప్రత్యేక అధికారులు, పట్టణంలోని బాలసదనం, జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అన్ని సంక్షేమ వసతి గృహాలలో చదువుకుంటున్న విద్యార్థినీ, విద్యార్థులకు, ప్రస్తుత శీతాకాలం దృశ్యం బెడ్ షీట్లు, (దుప్పట్లు) స్వెటర్స్ పంపిణీ చేశారు. పట్టణంలోని బాలసదనమును ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలకు అందిస్తున్న ఆహారం రుచి చూసి, పరిసరాలను పరిశీలించా రు.పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రత్యేక అధికారులు తనిఖీలు నిర్వహిస్తూ చర్యలు తీసుకోవాలని సూచించారు.శుక్రవారం కొత్తగూడెం మండలంలోనీ గోవిందాపురం మినీ గురుకులం, ఆశ్రమ పాఠశాల లో ప్రత్యేక అధికారి వేముల సురేష్, కురవి మండల కేంద్రం ఎస్సీ బాలికల హాస్టల్లో ప్రత్యేక అధికారి నరసింహస్వామి, జువైనల్ హోమ్ జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం, బీసీ బాలికల హాస్టల్ మరిపెడ లో ప్రత్యేక అధికారులు డి సి ఓ వెంకటేశ్వర్లు, డాక్టర్ కిరణ్ కుమార్, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, ఉద్యానవన శాఖ అధికారి మరియన్న ,ఎక్సైజ్ అధికారి కిరణ్, డి పి ఆర్



ఓ రాజేంద్రప్రసాద్, హెచ్ డబ్ల్యు ఓ శ్రీలత, ఏ ఎస్ డబ్ల్యూ శివ భాస్కర్, బాలసదనం సూపర్డెంట్ లక్ష్మి, చైల్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వీరన్న, కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.






# అభివృద్ధి దిశగా పనిచేస్తూ స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి



## ఎమ్మెల్యే మురళి నాయక్

## సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

## సావిత్రిబాయి పూలే192 వ జయంతి వేడుకలు

## విమర్శలకుఅతీతంగా ప్రతి కార్యకర్త పని చేయాలి



నెల్లికుదురు జనవరి 3 మేజర్ న్యూస్(సూర్య): ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధిదిశగా పని చేస్తూ రానున్న స్థానికఎన్నికలకు సిద్ధంగా ఉండాలని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోనికాస్య తండా, బంజార, రావిరాల ,నెల్లికుదురు ,బ్రాహ్మణ కొత్తపెల్లి,ఎర్రబెల్లి గూడెం,సౌల్లతండ, పెద్దతండా శివారుకొత్తూరు తండా గ్రామాలలోఎన్ జి ఆర్ ఎస్ నిధులకింద సీసీ రోడ్డు పనుల శం కుస్థాపన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళినాయక్ ప్రారంభిం చారు. ఇనుగుర్తి మండలం లక్ష్మీపురం గ్రామ శివారుముకుంద తండామంగళ్ తండాలో ఎమ్మెల్యే ప్రత్యేక నిధులతోమంజూరైనరెండు లక్షల వ్యయంతోబోర్ మోటార్ నిఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమాలలో భాగంగా సావిత్రిబాయి192 వ జయంతి వేడుకలనురాష్ట్ర ప్రభుత్వంమహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలనిరాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసిందని,దానిలో భాగంగానే సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కోరి అభివృద్ధి పనులు ఒక్కొక్కటిగా అమ లు చేసుకుంటూ వస్తుందనిఅన్నారు.ప్రతి గ్రామంలోతండాలలో రోడ్డుపను లు, పంట పొలాలకు ట్రాన్స్ఫార్మర్ఎటువంటి సమస్య ఉన్నప్రతి ఒక్కటి తిర్చేందుకుప్రయత్నిస్తామని అన్నారు. మేము చేసే అభివృద్ధి పనులకుని యోజకవర్గ ప్రజలుఅందరూ సహకరించాలని అన్నారు.గ్రామాలలో అవసర మయ్యే అభివృద్ధి పనులను చేస్తూ,స్థానిక ఎన్నికలకు సంసిద్ధం కావాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే వారికి,ప్రభుత్వ నిధులు ప్రజలకు అందకుండా దోచుకునే వారికిస్థానం దక్కకుండాప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ కార్యకర్తలుకృషి చేయాలని అన్నారు.ఎంతమంది ఎన్ని విమర్శలు చేసినకాంగ్రెస్ కార్యకర్తలుఐక్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో బాలరాజు,ఎంపి ఓపద్మ,బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులుకాంగ్రెస్ సీనియర్ నాయకులునాయిని సత్యపాల్ రెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులుబాలాజీ నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శికాసం లక్ష్మారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగొల్లపల్లి ప్రభా కర్ గౌడ్,మండల అధికార ప్రతినిధికుమ్మరికుంట్ల మౌనేందర్,యూత్ మండల అధ్యక్షులు మద్ది రాజేష్,పంచాయతీ కార్యదర్శులునరేష్,కడారి ఉమేష్, అశ్విని,శరత్,గణేష్,ఉమేష్,కాంగ్రెస్ మండల నాయకులుపట్నం శెటి ట నాగరాజు,నెలకుర్తి వెంకటరెడ్డి,బానోతుబాలాజీ నాయక్(సంధ్యతండ),రాస వెంకట్ రెడ్డి,పులి వెంకన్న,పానుగోటి రామారావు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుబానోతు రత్య,శ్రీనివాస్ రెడ్డి,ఇసం పెల్లి వెంకటేష్ ,అనిల్, నాయ కులు అర్జున్ రెడ్డి,వెన్నం క్రాంతి రెడ్డి,పులినర్సయ్య,గొట్టిముక్కుల నరేందర్ రెడ్డి, కొప్పు శ్రీనివాస్,రేఖ అశోక్,బత్తిని పార్థసారథి,వెంకట్ రెడ్డి,పరమేశ్వర్ కళ్యాణ్,లాల్,కూరపాటి వెంకటేశ్వర్లుతదితరులు పాల్గొన్నారు.

# మండలస్థాయి ఒలంపియాడ్ ఎలోక్యూషన్ పోటీల నిర్వహణ

## విజేతలుగానిలిచిన ఆదర్శపాఠశాల విద్యార్థులు

నెల్లికుదురు జనవరి 3 మేజర్ న్యూస్(సూర్య): మండలంలోని విద్యార్థు లు ప్రతి పోటీలో పాల్గొని మెదడు చురుకుదనాన్ని పెంపొందించుకోవాలని మం డల విద్యాశాఖ అధికారి రాందాస్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రం లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలోఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్అసోసియేషన్ తరపు న మండల స్థాయి ఒలంపి యాడ్ ఎలోక్యూషన్ పోటీలను మండల విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఒలంపియాడ్ పోటీ లలో ఆదర్శ పాఠశాల 9వ తరగతి విద్యార్థి ఎ.ఈశ్వర్ చంద్రమొ దటి విజేతగా,సింగరం దీక్షిత్ రెండవ విజేతగాఎంపికయ్యారు. ఎలో క్యూషన్ పోటీలోఆదర్శ పాఠశా లకు చెందినఎనిమిదవ తరగతి విద్యార్థి సింగరం దీక్షిత్ ప్రధమ విజేతగా, తొమ్మిదవ తరగతికి చెందిన గండు కాంన్ష ద్వితీయ విజేతగానిలి చారు. మండల విద్యాశాఖ అధికారి రాందాస్ చేతుల మీదుగాసర్టిఫికెట్లు బహుమ తులు అందుకున్నారు.విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు సంజీవ రావు, ఉపాధ్యా యులు పెరుమాండ్ల యాదగిరి,నవీన్,మండల రాజు, జలగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## మహిళా లోకానికే సావిత్రిబాయి పూలే ఆదర్శం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి



వరంగల్ ప్రతినిధి, జనవరి 03, మేజర్ న్యూస్ సూర్య: మహిళా లోకానికే సావిత్రిబాయి పూలే ఆదర్శమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి కొనియా డారు. సావిత్రిబాయి పూలే జయంతి, జాతీ య మహిళా ఉపాధ్యా య దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో విద్యా శాఖ ఆధ్వర్యంలో విద్యా, సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 193వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందని తెలిపారు. సావిత్రిబాయి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం జయంతిని పురస్కరించుకుని ప్రతియేటా జనవరి 3 వ తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించిందని తెలిపారు. అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా జిలాలోని ఉత్తమ ఉపాధ్యాయురాళ్లను కలెక్టర్ సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, జిల్లా బిసి, ఎస్సి, గిరిజన సంక్షేమ అధికారులు పుష్పాలత, భాగ్యలక్ష్మి, సౌజన్య, సంబంధిత శాఖల జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సావిత్రిబాయి పూలే ఆశయాల సాధనకు కృషి చేయాలి



నర్సంపేట,జనవరి 3, మేజర్ న్యూస్ (సూర్య): నాగరిక సమాజానికి అక్షర దివిటి అందించిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రి భాయి పూలే అని ఐద్వా పట్టణ అధ్యక్షకార్యదర్శులు ఎండి ఫరిదా, బిట్ర స్వప్న పిలుపునిచ్చారు శుక్రవారం సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు .అనంతరం ఐద్వా పట్టణ అధ్యక్షకార్యదర్శులు ఎండి ఫరిదా, బిట్ర స్వప్న మాట్లాడుతూ దేశంలో మెజారిటీ ప్రజలను అణిచి ఉంచడానికి అజ్ఞానంలో ఉంచడానికి చదువును నిషేధించిందని ఈ దేశ భవిష్యత్తును తీర్చిదిద్దటానికి మెజారిటీ ప్రజలకు చదువు నేర్పడానికి తుదిశ్వాస వరకు కృషిచేసిన సావిత్రిబాయి పూలే ను సమాజమంతా స్మరించుకోవాల్సి ఉందన్నారు. పేదలకి సామాజిక సేవ చేయడం పేదల జీవితాల్లో మమేకం కావడం ఆమె ప్రత్యేకత అని చెప్పారు,నాడు సావిత్రిబాయి పూలే అస్ప ృశ్యులు మహిళల చదువు పైన ప్రత్యేక దృష్టి పెట్టిందని,ఆమె ఆశయాలకు తిలోదకాలిస్తూ నేటి కేంద్ర బిజెపి సర్కార్ నూతన విద్యా విధానం పేరుతో దళితులు పేదలను ఉన్నత విద్యను దూరం చేసే కుట్రలు చేస్తుందన్నారు.ఆ ముసుగులో మనువాదం ప్రవేశపెడుతుందన్నారు ఆర్ఎస్ఎస్ మనువాదు లు పేపర్ మీద గీసిన బొమ్మ మాత్రమే సరస్వతి అయితే, ఈ దేశ ప్రజలకు చదువు నేర్పిన అమ్మ సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. సావిత్రిబాయి పూలే తుది శ్వాస విడిచే సమయములో ప్లేగు వ్యాధి సోకిన వారికి వైద్య సేవలందిస్తూ అదే వ్యాధి ఆమె కు సోకి మరణించారని చెప్పారు ఆమె స్ఫూర్తితో నేటితరం ప్రజాసేవకు అంకితం కావాలన్నారు, ఈ కార్యక్రమం లో ఐద్వా పట్టణ కోశాధికారి వజ్జంతి విజయ, పట్టణ నాయకులు ఉదయగిరి నాగమణి, జెట్టి విజయలక్ష్మి, ఇప్ప సమత నకినబోయిన శిరీష పంబీ జ్యోతి, ఈసంపెల్లి సాధాన, సత్తెమ్మ దేశి కోమల, బుద్ధా మణి తదితరులు పాల్గొన్నారు.



# మహనీయుల స్ఫూర్తి ఆశయాలతో ముందుకు సాగాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

## కలెక్టరేట్ లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు, మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



ములుగు, సూర్యప్రతినిధి జనవరి 3 (మేజర్ న్యూస్): మహనీయుల స్ఫూర్తి, ఆశయాలతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు ఇతర అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు. విద్యను అభ్యసిస్తేనే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని గ్రహించిన సావిత్రిబాయి, సాటి మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళా చైతన్యానికి బాటలు వేశారని, తద్వారా ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా కీర్తి గడించారని అన్నారు. అస్పృశ్యత, అంటరానితనం, కులవివక్షత వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు పూలే దంపతులు చేసిన పోరాటం, చూపిన తెగువ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆనాటి ఆధిపత్య వర్గాల సామాజిక కట్టుబాట్ల కారణంగా ఎన్ని అవాంతరాలు ఎదురైనా, వాటిని లెక్కచేయకుండా మహిళల విద్యాభివృద్ధికి అకుంఠిత దీక్షతో కృషి చేసిన ధీశాలి సావిత్రిబాయి పూలే అని ప్రశంసించారు. ఆ మహనీయురాలి స్ఫూర్తితో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందని అన్నారు.ఈ సమాజంలో ప్రస్తుత పరిస్థితుల్లో కూడా కొన్ని విషయాల్లో వివక్షకు గురవుతున్న క్రమంలో వాటిని రూపుమాపాల్సిన బాధ్యత కూడా అందరిపై ఉందని కలెక్టర్ తెలిపారు. సావిత్రిబాయి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇకనుండి ఆమె జయంతిని పురస్కరించుకుని ప్రతియేటా జనవరి 3 వ తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించిందని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయినులుగా ఎంపికైన జి. నీరజ, వి.జ్యోతి, జె. మమత, టి. రాధిక, కే. భాగ్యలక్ష్మి, కె. జయశ్రీ, సిహెచ్. రాణి, ఎల్. పద్మ, వి. రమాదేవి, పర్వతాల రమాదేవి, సిహెచ్. మాధురి దేవి, ఏ. మధురిమ, కే.సునీత, జి. లక్ష్మి, పద్మావతి, రిజ్వానా కౌసర్ బేగం, ఏం. సమ్మక్క, బి. సుమలతాదేవి లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిఇబి కార్యదర్శి ఈ సూర్యనారాయణ, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్షం రాజు, కాటం మల్లారెడ్డి, గుల్లపల్లి సాంబయ్య, జి రమాదేవి, మండల విద్యాశాఖ అధికారులు సామల శ్రీనివాసులు, కేశవరావు, కొయ్యడ మల్లయ్య, మేనక, వెంకటేశ్వర్లు వివిధ ఉపాధ్యాయ సంఘాల జిల్లా బాధ్యులు, జిల్లాలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు

### -జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

### -కలెక్టరేట్లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 3 మేజర్ న్యూస్ (సూర్య ): అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ కొనియాడారు.ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లోనీ ప్రధాన సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కే.వీరబ్రహ్మాచారి, ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు. విద్యను అభ్యసిస్తేనే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని గ్రహించిన సావిత్రిబాయి, సాటి మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళా చైతన్యానికి బాటలు వేశారని, తద్వారా ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా కీర్తి గడించారని అన్నారు. అస్పృశ్యత, అంటరానితనం, కులవివక్షత వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు పూలే దంపతులు చేసిన పోరాటం, చూపిన తెగువ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆనాటి ఆధిపత్య వర్గాల సామాజిక కట్టుబాట్ల కారణంగా ఎన్ని అవాంతరాలు ఎదురైనా, వాటిని లెక్కచేయకుండా మహిళల విద్యాభివృద్ధికి అకుంఠిత దీక్షతో కృషి చేసిన ధీశాలి సావిత్రిబాయి పూలే అని ప్రశంసించారు. ఆ మహనీయురాలి స్ఫూర్తితో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందని అన్నారు. సావిత్రిబాయి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇకనుండి ఆమె జయంతిని పురస్కరించుకుని ప్రతియేటా జనవరి 3వ తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి,సిపిఓ సుబ్బారావు, జడ్పీ సీఈఓ పురుషోత్తం, డిహెచ్ఓ మరియన్న, డిపిఓ హరిప్రసాద్, కలెక్టరేట్ ఏ.ఓ పవన్ కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, భద్రకాళి, తదితరులు పాల్గొన్నారు.





## జిల్లా సమగ్రాభివృద్ధి లో పాత్రికేయుల సహకారం అవసరం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి

### నూతన సంవత్సరంలో జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం

వరంగల్ ప్రతినిధి, జనవరి 03 ,మేజర్ న్యూస్ సూర్య: జిల్లా సమగ్రాభివృద్ధి లో పాత్రికేయుల సహకారం అవసరమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి అన్నారు. నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఉద్యోగులు, పాత్రికేయులు కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రభుత్వ మార్గ నిర్దేశకాల ప్రకారం జిల్లా ఇంచార్జి మంత్రి, జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిధుల విజన్ మేరకు జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి జిల్లా యంత్రాంగం పటిష్ట ప్రణాళికతో, కట్టుదిట్టమైన లక్ష్యాలతో ముందుకు సాగుతున్నదని వివరించారు. తాము చేస్తున్న కార్యక్రమాలకు ప్రజలు, పాత్రికేయులు సహకరించాలని కోరారు. పాత్రికేయులు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ నిరంతరం ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తున్నారని జిల్లాలో ప్రజలు ఎలాంటి సమస్యలకు గురైన పాత్రికేయులు తన దృష్టికి తీసుక రావాలని తెలిపారు. తాను నిత్యం అందుబాటులో ఉంటు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భం గా కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఎండి. ఆయుబ్ అలీ, అదనపు పీఆర్ ఓ ప్రేమలత, ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# చిన్న సన్నకారు రైతులకు జీఎస్టీ లేకుండా సబ్సిడీ వర్తిస్తుంది

## జిల్లా కలెక్టర్ సత్య శారద

## రైతు సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్








వర్ధన్నపేట.జనవరి04(మేజర్ న్యూస్ సూర్య): రైతులకు డ్రిప్ ఇరిగేషన్ దరఖాస్తు చేసున్న సన్నకారు రైతుకు 90%,శాతం పెద్ద రైతులకు 80% శాతం ఎస్సీ ఎస్టీ లకు 100% శాతం జీఎస్టీ లేకుండా సబ్సిడీ వర్తిస్తుందని ఉత్సాహ వంతులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు, వర్ధన్నపేట మండలంలో దమ్మన్నపేట గ్రామంలోని రైతు వేదికలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో సమగ్ర ఉద్యాన పంటల అభివృద్ధి మిషన్ లో భాగంగా మామిడిలో నాణ్యత ప్రమాణాలు పెంచడానికి మరియు పూత మరియు పిందె సమయంలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతుల పైన రైతు సదస్సు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి పాల్గొన్నారు అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మామిడి ఎగుమతులకు అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు మిరప పత్తి మామిడి పంటలలో రైతులకు మార్కెటింగ్ సమయంలో జరిగే అటువంటి అసౌకర్యాల గురించి మరియు ఎగుమతి చేసుకోవడానికి పాటించవలసిన నాణ్యత ప్రమాణాలు ఏ విధంగా పెంపొందించాలో ఇలాంటి అవగాహన సదస్సులు వివిధ పంటల్లో ఉద్యాన శాఖ వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖల, సమన్వయంతో రైతులకు అవగాహన కల్పించాలని, వరంగల్ ప్రాంతా రైతులకు మార్కెట్లో మంచి ధర వచ్చే విధంగా మెలుకులు నేర్పించాలని మామిడి మార్కెటింగ్ సంబంధించినటువంటి అంశాలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటానని రైతులకు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం రాయపర్తి పర్వతగిరి వర్ధన్నపేట మండలాల్లో గల మామిడి సాగు చేసే సుమారు రెండు వందల మంది రైతులతో మామిడి పంటపైన ఎన్ఐపిహెచ్ఎం శాస్త్రవేత్త డాక్టర్ జ్యోతి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చీడపీడల గురించి అదేవిధంగా రైతులకు వచ్చినటువంటి సందేహాలను నివృత్తి చేశారు ఆపేడా హైదరాబాద్ నుండి వచ్చిన శాస్త్రవేత్త డి స్వామి వరంగల్ ప్రాంతం నుంచి నుండి మామిడి విదేశాలకు ఎగుమతి చేయడానికి ఆచరించవలసినటువంటి పద్ధతులను, దానికి సంబంధించి నటువంటి పథకాల గురించి రైతులకు వివరించారు అనంతరం చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మామిడి కోత సమయంలో కూడా ఇలాంటి మీటింగ్ పెట్టి రైతులు పడుతున్నటువంటి ఇబ్బందులపై చర్చించి మా వంతుగా ఎలాంటి నిర్ణయం తీసుకోవాలో తెలియపరచడం మంచి ఆలోచన అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి వరంగల్ రాకేష్ మాట్లాడుతూ ప్రస్తుతం పూత పింద దశలో అవలంబించవలసిన సస్యరక్షణ చర్యల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారులు డాక్టర్ రాకేష్ తిరుపతి తరుణ్ నాయక్, అగ్రికల్చర్ ఏ. ఇ విజయ్ కుమార్ ,డిపి స్వామి సీనియర్ బిజినెస్ ఆర్గనైజర్, ఏఎంసీ సెక్రెటరీ నిర్మల, ఫ్రూట్ సెక్షన్ సెక్రటరీ వెల్ది సాంబయ్య, మరియు రైతులు వ్యాపార వేత్తలు తదితరులు పాల్గొన్నారు

# సావిత్రి బాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి



## కలెక్టర్ రాహుల్ శర్మ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు

## ఘనంగా జ్యోతిబాయి పూలే జయంతి వేడుకలు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 03 మేజర్ న్యూస్: సావిత్రి బాయి పూలేను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొవాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకుని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఐడిఓసి కార్యాలయంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి, సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా, మహిళల చదువు కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి సావిత్రి బాయి పూలే అని అన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి జన్మదినాన్ని మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. మహిళల జీవితాల్లో గొప్ప మార్పు తెచ్చారని, నేడు దాదాపు 50 శాతంపైగా మహిళలు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. పాఠశాలలు ప్రారంభం నాడే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫారమ్స్ ఇచ్చామని తెలిపారు. నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం 1 నుండి 10 వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలను హాస్టళ్లుగా మార్చాలన్న ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఆనాడే మహిళా విద్యకు ప్రాధాన్యత ఇచ్చిన గొప్ప వ్యక్తి సావిత్రి బాబు పూలే అని అన్నారు. మహిళల పట్ల వివక్షత ఉన్న రోజుల్లో విద్య యొక్క ప్రాధాన్యతను గుర్తించి మహిళల కొరకు ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేసిన మహానుబావురాలని కొనియాడారు. సావిత్రి బాయి జయంతి ని పురస్కరించుకుని ఆమె త్యాగానికి గుర్తింపుగా ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించినట్లు తెలిపారు. అనంతరం ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను శాలువా, మెమేంటోలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, మహిళ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ కుంకుమమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గా కొలుగూరి రాజేశ్వరరావు



పరకాల డిసెంబర్ 0 3, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ భవాని కుంకుమేశ్వర స్వామి ఆలయం నూతన కమిటీని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం శుక్రవారం ప్రకటించారు. ఆలయ కమిటీ చైర్మన్ గా కొలుగూరి రాజేశ్వరరావు, ఆలయ కమిటీ డైరెక్టర్లుగా రంగు సరోజ, కందుకూరి శ్రీధర్, తోట రవి, గోవింద సంధ్య, ప్రజాపత్ సవల్ రాం, గౌరిశెట్టి నవీన్ కుమార్ లను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ రాజేశ్వరరావు మాట్లాడుతూ మాపై నమ్మకంతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## మహిళల విద్య అభివృద్ధికి సావిత్రిబాయి పూలే కృషి మరువలేనిది

వెంకటాపురం నూగూరు జనవరి 3 సూర్య మేజర్ న్యూస్ : భారతీయ సంఘసంస్కర్త తొలి మహిళా ఉపాధ్యాయురాలు రచయిత్రి సావిత్రిబాయి పూలే జయంతిని సి ఐ టి యు ,వ్యకాస మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా అధ్యక్షుడు గ్యానం వాసు, సి ఐ టి యు జిల్లా కార్యదర్శి రత్నం రాజేంద్రర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3న జన్మించారని మహిళా విద్యాభివృద్ధికి ఆనాటి కాలంలో ఆమె ఎన్నో ఒడిదుడుకులు భరించి మహిళలకు విద్యార్థిని అందించారని అన్నారు బడుగు బలహీన వర్గాలకు విద్యాభివృద్ధి కోసం ఆధునిక విద్యాభివృద్ధి సాధ్యపడు తుందని నమ్మి అందుకోసం పాటుపడ్డారు ఆమె భర్త జ్యోతిరావు పూలేతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటిగా బాలికల పాఠశాల ప్రారంభించారు కుల వ్యవస్థ పితృస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా శూద్రులు అశ్రుద్రులు మహిళలు హక్కుల కోసం పోరాటం చేశారు నూతన వ్యవస్థ కోసం ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి సమిష్టిగా పోరాడారు ఆధునిక భారతం దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా ఆమె పేరుగాంచారు పీడిత ప్రజల ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధి కృషిచేసి తొలి తరం మహిళ ఉద్యమకారి గా గుర్తింపు పొందారు 1897 మార్చి 10న ఆమె మరణించారు ఆమె ఆశయ సాధనలో విద్యార్థి మహిళా లోకం చైతన్యంతో ఎంతో ముందుకు నడవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి కే సమ్మక్క, ప్రేమకుమారి, వెంకటరమణ, సత్యనారాయణమ్మ, వసుంధర, ,పద్మ, సుశాంతల, ఈశ్వరి రత్నకుమారి, ఉపేంద్ర, పుష్ప, చంద్రకళ, విజయలక్ష్మి, బిక్షవతి, ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 3న కన్నాయిగూడెంలో కొమరం భీమ్ విగ్రహావిష్కరణ



కన్నాయిగూడెం,జనవరి 03(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కేంద్రంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ మండల అధ్యక్షులు గుండ్లపాపారావు మరియు తుడుం దెబ్బ పొలిట్ బ్యూరో సభ్యులు పోదెం బాబు మరియు ఆదివాసీ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి హాజరై మాట్లాడుతూ జల్ జంగల్ జమీన్ కోసం పోరాటం చేసి అసువులు బాసిన వీరుడు కొమరం భీం అని అన్నారు. మా ఉద్యోగాలు మాకే కావాలి, మా నీళ్లు, మా నిధులు మాకే కావాలని ఆదివాసీలను ఏకం చేసిన వ్యక్తి యొక్క విగ్రహాన్ని ఫిబ్రవరి 3వ తేదీన కన్నాయిగూడెం మండల కేంద్రంలో ప్రారంభించడం జరుగుతుందని ఈ యొక్క కార్యక్రమానికి ఆదివాసీ ఎమ్మెల్యేలు, మాజీ జెడ్పీ చైర్మన్లు, మాజీ జెడ్పీటీసీ, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ వార్డ్ మెంబర్లు, ఆదివాసీ ప్రజాసంఘాలు, మేధావులు, కార్మిక కర్షకులు హాజరై కొమరం భీం విగ్రహావిష్కరణ సభను విజయవంతం చేయాలనీ పత్రికా ప్రకటన రూపంలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కొరగట్ల రవీందర్, ఉద్యోగుల సంఘం జాతీయ కన్వీనర్ పొందెం కృష్ణ ప్రసాద్, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు నల్లబోయిన కోటయ్య, తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు యాళం మురళి, ములుగు జిల్లా డివిజన్ అధ్యక్షులు పొందెం శోభన్, విగ్రహావిష్కరణ అధ్యక్షులు పీరీల శ్రీనివాస్, ఆలం రాంబాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జైపాల్ సింగ్ ముండా122వ జయంతి ఉత్సవాలు

### ఆదివాసి సంఘాల ఐక్యవేదిక

వెంకటాపురం నూగూరు జనవరి 3 సూర్య మేజర్ న్యూస్ : వెంకటాపురం మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ గిడ్డంగి నందు ఆదివాసి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జైపాల్ సింగ్ ముండా 122వ జయంతి ఉత్సవ వేడుకను శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఆదివాసి సంఘాల ఐక్యవేదిక నాయకులు పూనెం రామచంద్రరావు,పర్శిక సతీష్ ,చింత సోమరాజు మాట్లాడుతూ అనంతరం ఆదివాసీల హక్కులు కోసం మధ్య భారత దేశంలో వారికి ప్రత్యేక మాతృభూమిని సృష్టించడం కోసం ప్రచారకర్తగా ఉద్భవించారు.భారత రాజ్యాంగ సభ సభ్యునిగా మొత్తం గిరిజన సమాజం యొక్క ఆదివాసుల హక్కుల కోసం ప్రచారం చేశారు. భారత రాజ్యాంగం లో పొందుపరిచిన 5,6వ షెడ్యూల్ ప్రాంతాల రూపకర్త అలాగే ఆదివాసి లో తొలితరం మేధావి, విద్యావంతులు జైపాల్ సింగ్ ముండా ఆదివాసి మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులుగా పని చేశారు. దేశవ్యాప్తంగా ఆదివాసి హక్కులు చట్టాలు పై భారత రాజ్యాంగంలో 5,6 వ షెడ్యూల్ లో నియమ, నిబంధనలు పొందుపరచుటకు





సూచనలు, సలహాలు అందిస్తూ భారత రాజ్యాంగ సభ సభ్యులుగా పని చేశారు. లండన్ ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీలో చదువుకొని ఆదివాసీల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాటం చేసిన మహనీయులు ఝార్ఖండ్ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని మొదటిగా డిమాండ్ చేసిన నాయకులు ఆయన ఆదివాసి జాతిలో తొలితరం మేధావి రాజకీయ నాయకులు ఉద్యమ నాయకులుగా పనిచేస్తూ ఆదివాసీల హక్కులను, చట్టాలను, జీవోలను భారత రాజ్యాంగంలో పొందుపరచడానికి కృషి చేసి ఉన్నారు. అటువంటి నాయకులను స్మరించుకోవడం జనవరి 3 2025న ఆయన 122వ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం యావత్ ఆదివాసి సమాజం మొత్తం గర్వించదగిన విషయమని ఆదివాసి సంఘల నాయకులు కొనియాడారు. ఈ సమావేశంలో తాటి లక్ష్మణ్,తాటి రాంబాబు, తాటి సరస్వతి, తాటి మంజుల, కారం శైలజ, బొగ్గుల శిరీష, ,మద్ద నరసింహారావు, కోరం సందీప్,మడకం గణేష్, తాటి అశోక్, సూరిటి పండు,తాటి నాగేశ్వరరావు, పూనెం అర్జున్, బొగ్గుల రాజ్ కుమార్, తాటి సంపత్, తాటి నాగరాజు, తెల్లం చందు, వాసం నవీన్, పూనెం పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల సుపరిపాలనకు ఓట్లు పెడుతున్న ప్రబుద్ధులు

### బిఆర్ఎస్ నాయకులు బాదావత్ కిషన్ నాయక్



నర్సింహులపేట జనవరి 3 సూర్య మేజర్ న్యూస్: నర్సింహులపేట గిరిజనుల సుపరిపాలనకు తూట్లు పెడుతున్న ప్రబుద్ధులు బిఆర్ఎస్ నాయకులు బాదావత్ కిషన్ నాయక్. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గోల్యా తండ గ్రామపంచాయతీని వేరే గ్రామపంచాయతీలోకి విలీనం చేయడం సరికాదని తీవ్రంగా విమర్శించారు.ప్రస్తుత గ్రామ పంచా యతీని రెండు ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా విభజించే ప్రతిపాదన ఎలాంటి గ్రామ సభ నిర్వహించకుండానే జరుగుతోంది. చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరించకుండా ఈ ప్రతిపాదనను హడావుడిగా వారి ఆమోదం కోసం ఉన్నతాధికారులకు పంపారు. ఈ గ్రామపంచాయతీలోని గ్రామస్తులు ఈ ఏకపక్ష మరియు హానికరమైన ప్రతిపాదనలను వ్యతిరేకించారు. మరియు గ్రామపంచాయతీగా విభజనను ఆపాలని సంబంధిత అధికారులకు తండావాసులు మూకుమ్మడిగా ఫిర్యాదు చేశామని ఆయన అన్నారు.



## ఘనంగా జై పాల్ సింగ్ ముండా జయంతి

మంగపేట, జనవరి 03, సూర్య(మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలో ఆదివాసీ ప్రజా సంఘాల జేఏసి నాయకులు నల్లెబోయిన లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం జై పాల్ సింగ్ ముండా 122వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆదివాసీ నాయకులు గొప్ప వీరయ్య, గుమ్మడి సోమయ్య, అయ్యోరి యానయ్య, మద్దెల అంజయ్య, జబ్బ రవి, తోలెం నర్సింహా రావు హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా గుమ్మడి సోమయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం లోని 5, 6 వ షెడ్యూల్ రాసిన జై పాల్ సింగ్ జయంతిని భారత దేశం లో ఆదివాసీ గిరిజనులు దేశ వ్యాప్తంగా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జై పాల్ సింగ్ ముండా కమిటీ మండల అధ్యక్షులు పోలేబోయిన ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు, ఉపాధ్యక్షులు పూనెం రాములు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వాజేడు తాహసిల్దార్‌గా శ్రీనివాస్




వాజేడు జనవరి 3 మేజర్ న్యూస్ సూర్య; మండలంలోని ఇటీవల పనిచేసిన వాజేడు తాసిల్దార్ వీర భద్ర ప్రసాద్ పదవి విరమణ చేయడంతో అతని స్థానంలో గతంలో వాజేడు లో పనిచేసిన శ్రీనివాస్ వాజేడు తాసిల్దార్ బాధ్యతలు స్వీకరించారు.

## ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం

### జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్రార్ ఖాన్



మంగపేట, జనవరి 3, సూర్య (మేజర్ న్యూస్): సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల ములుగు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఇస్రార్ ఖాన్ హర్షం వ్యక్తం చేశారు.. దేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా అణగారిన మహిళలకు అక్షర జ్ఞానం అందించిన మహనీయులు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు..ఆ మహనీయురాలి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకోవడం మహిళలందరికీ గర్వకారణమని పేర్కొన్నారు.

# మౌలిక వసతుల కల్పనే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## ప్రజా పాలనలోనే అన్ని గ్రామాల అభివృద్ధి
## పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలలో ఎమ్మెల్యే జీఎస్సార్

చిట్యాల, జనవరి 3 మేజరు న్యూస్: గ్రామాలలోని పేరుక పోయిన మౌలిక వసతుల కల్పనే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, ప్రజా పాలనలోనే అన్ని గ్రామాల అభివృద్ధి సాధ్యం అవుతున్నదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుంచి మండలంలోని లక్ష్మీపూర్, తండ, చైన్ పాక, జూకల్ గ్రామాలలో రూ. 20 లక్షల చొప్పున నిర్మించిన పంచాయతీ భవనాల ప్రారంభోత్సవం, చింతకుంట రామయ్య పల్లి లో గ్రామ పంచాయతీ భవనంకు శంకుస్థాపన, తిరుమలపూర్ గ్రామంలో అంగన్ వాడి భవనం శంకుస్థాపన, మండల కేంద్రంలో రూ. 10 లక్షలతో నిర్మించిన పశు వైద్యశాల భవన ప్రారంభోత్సవం, అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 12 మందిన లబ్దిదారులకు రూ.12,01,392/- కల్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ సాగు చేసుకుంటున్నా అర్హులైన రైతులందరికీ సంక్రాంతి లోపు రైతు భరోసా అందిస్తామని చెప్పారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం గుట్టలు, సాగుకు రాని భూములకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు సంపన్న వర్గాలకు రైతుబంధు చేయడం వలన 21 వేల కోట్ల రూపాయలను దుర్వినియోగం చేశారని విమర్శించారు. చౌక ధరల దుకాణం నుంచి ప్రభుత్వం అందిస్తున్న దొడ్డు బియ్యం లబ్ధిదారులు దళారులకు అమ్ముతూ మహారాష్ట్ర లాంటి రాష్ట్రాలకు తరలించడంతో లాభాలు గడిస్తుతున్నారని, దానిని అరికట్టడానికి ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి అర్హులైన ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్న బియ్యం అందిస్తుందని చెప్పారు. రైతులు సాగు చేస్తున్న సన్న రకాలకు ప్రభుత్వం 500 బోనస్ కొనసాగిస్తుందని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్క పేద ప్రజలకు అందేలా చూస్తానని అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ప్రజా ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేస్తుందని తెలిపారు. ఆరోగ్యకరమైన పశుసంపదను పెంపొందించుకోవాలని, ప్రజా ప్రభుత్వం రైతులకు వ్యవసాయంతో పాటు, పశువు సంపద అభివృద్ధికి సహాయపడుతుందని తెలిపారు. ఎన్నికల సమయంలో మండలానికి ఇచ్చిన అన్ని హామీలను త్వరలోనే నెరవేస్తామని, మండల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, తహశీల్దార్ నల్లబెల్లి హేమ, ఎంపీడీవో జయశ్రీ, మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, కాంగ్రెస్ నాయకులు ముకిరాల మధు వంశీకృష్ణ, పులి తిరుపతిరెడ్డి, కామిడి రత్నాకర్ రెడ్డి, ఓరం సమ్మయ్య, దొడ్డి కిష్టయ్య చిలుకల రాయకొమురు, గడ్డం కొమురయ్య, మూల శంకర్ గౌడ్, అల్లకొండ కుమార్, గుమ్మడి సత్యనారాయణ, మాటికే రవీందర్, గుండెకారి శ్రీనివాసరావు, పువ్వాటి వెంకటేశ్వర్లు, ఆకుల సుధాకర్, బుర్ర లక్ష్మణ్, ఏరుకొండ గణపతి, పర్లపల్లి కుమార్, కంది మాధవరెడ్డి, పోరెడ్డి సుదర్శన్ రెడ్డి, పుట్టపాక మహేందర్, మ్యాదరి రామచందర్, గజ్జి రవి, బుర్ర తిరుపతి, అల్లం రాజు, బొంపల్లి కిషన్ రావు, దొంతి రామ్ రెడ్డి, గంగాధరి రవీందర్, సర్వ శరత్ కుమారు తదితరులు పాల్గొన్నారు.









# సర్దార్ సర్వాయి పాపన్న ను ఆదర్శంగా తీసుకోవాలి

## ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

రాయపర్తి, జనవరి 3(మేజర్ న్యూస్ సూర్య):సర్దార్ సర్వాయి పాపన్న ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బి ఆర్ ఎస్ నేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని మైలారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు.బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం చేసిన యోధుడు,గొప్ప దీరుడు సర్వాయి పాపన్న అని అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి నీ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చునని నిరూపించిన గొప్ప సామాజిక విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. ఒక సాధారణ కులంలో జన్మించి ఆనాటి సామాజిక వ్యవస్థలోనున్న ఆధిపత్య కులాల అధికారాన్ని, బానిసత్వాన్ని ధిక్కరించి దళిత బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన రాజు అని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు రంగు కుమార్ గౌడ్, గౌడ సంఘం నాయకులు రాం బాబు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేత కుల రంగా రెడ్డి, బిల్లా వెంకట్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, కోలా సంపత్, బైరు యాకన్న,మైలారం గౌడ సంఘా అధ్యక్షులు కోలా కొమురయ్య,ఉపాధ్యక్షుడు జలగం శ్రీను,కార్యదర్శి కోలా అనిల్,తదితరులు పాల్గొన్నారు.





# సువిధ్య పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

## బడుగుల విద్య కోసం పోరాడిన యోధురాలు సావిత్రిబాయి పూలే: కొట్టే శ్రీశైలం



కాటారం, జనవరి 03, మేజర్ సూర్య న్యూస్:బడుగుల విద్య కోసం పోరాడిన యోధురాలు సావిత్రిబాయి పూలే అని సువిద్య పాఠశాల కరస్పాండెంట్ కొట్టి శ్రీశైలం అన్నారు.సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం నుండి మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా జనవరి మూడును ప్రకటించింది. ఈ సందర్భంగా సువిద్య పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చరిత్రను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కొట్టే శ్రీశైలం మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయులైన సావిత్రిబాయి పూలే దేశంలో మొట్టమొదట విద్యార్థినిల కోసం పాఠశాల ప్రారంభించిందని విద్యార్థులకు తెలిపారు. పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను పాఠశాల కరస్పాండెంట్ కొట్టి శ్రీశైలం, పాఠశాల డైరెక్టర్ కొట్టే పుష్పలత సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మహేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గడి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు మరింత కృషి జరగాలి

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

### మహిళా ఉపాధ్యాయినిలకు సన్మానం

నెక్కొండ, జనవరి 3 సూర్య మేజర్ న్యూస్: అణగారిన వర్గాల కోసం, మహిళల అక్షరాస్యతకై జీవన పర్యంతం పోరాడిన భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే స్ఫూర్తిగా మహిళా సాధికారత కోసం మరింత కృషి జరగాల్సిన అవసరం ఉందని అప్పలరావుపేట హైస్కూల్





ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ అన్నారు. నెక్కొండ మండలం అప్పల రావు పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 194వ జయంతిని ఘనంగా నిర్వహిం చారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా వేడుకలు నిర్వహించారు. పాఠశాలలో ని మహిళా ఉపాధ్యాయులు గీత భూలక్ష్మి,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు



శోభారాణిలను శాలువాలు పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలు, బాలికలు అని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ ఇప్పటికీ వారి పైన దాడులు, ప్రతీకార చర్యలు జరుగుతున్నాయన్నారు. వీటిని నిరోధించినప్పుడే పూలే ఆశయాలు ఆచరణలో నెరవేరుతాయన్నారు. సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీంద్రనాథ్, గీత ,యాకయ్య, భూలక్ష్మి వెంకట్రాజం, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్ యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్, ఆవిష్కరణ




నెక్కొండ, జనవరి 3 సూర్య మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టి ఎస్ యు టి ఎఫ్ నెక్కొండ మండల శాఖ ఆధ్వర్యంలో 2025 డైరీ క్యాలెండర్ ను నెక్కొండ మండల విద్యాశాఖఅధికారి రత్నమాల,జీఓ సంపుటినీ స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రంగారావు ఆవిష్కరించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఈవో రత్నమాల మాట్లాడుతూ మాట్లాడుతూ నెక్కొండ మండలంలోని ఉపాధ్యాయులు పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ముందుండాలని కోరారు. పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి పాక శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంఘం అధ్యయనం,అధ్యాపనం, సామాజిక స్పృహ అనే లక్ష్యాలతో హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలుగా భావిస్తూ ఈ రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు.సమస్యల సాధనలో వెనుకడుగు లేకుండా పనిచేస్తుందని తెలిపారు. ప్రస్తుతం సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెలో ఉండడం వల్ల చాలా సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని వెంటనే వారి వారి డిమాండ్లు పరిష్కరించి వారిని వెంటనే విధులలోకి తీసుకోవాలని ,ముఖ్యంగా కేజీబీవీ ఉపాధ్యాయుల న్యాయమైన కోర్కెలు వెంటనే తీర్చాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన డీఎ లను పెండింగ్ లో ఉంచకుండా వెంటనే మంజూరు చేయాలని , పెండింగ్ లో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయుల బిల్లులన్నీ కూడా మంజూరు చేయాలని, జిపిఎఫ్ పెండింగ్ బిల్లులను, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల గ్రాడ్యుటి వెంటనే మంజూరు చేసి పెన్షన్ అందించాలని ,317 జీవోలో నష్టపోయిన ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరారు అలాగే వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నటువంటి అలుగుబెల్లి నర్సిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రఘురామయ్య గారు ప్రధాన కార్యదర్శి రమేష్ గారు మండల కార్యదర్శి కతీ జుల్ కుబ్రా మేడం గారు, ఐలయ్య, కుమార్, లక్ష్మి ఇతర ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది.

## హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

చిట్యాల, జనవరి 3 మేజర్ న్యూస్: సివిల్ సప్లై హమాలీల కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని హమాలీ కార్మికుల సంఘం అధ్యక్షులు సరిగోమ్ముల సురేష్ అన్నారు. మండల కేంద్రంలోని సివిల్ సప్లై గోదాము ముందు కార్మికులు చేస్తున్న సమ్మె శుక్రవారం నాటికి మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ హమాలీ కార్మికులకు పెంచిన వేతనాలను అమలు చేస్తామని హామీ ఇచ్చిన కమీషనర్ ఇంత వరకు విడుదల చేయకపోవడం బాధాకరమన్నారు. బోనస్ ను రూ. 10 వేలకు పెంచాలని కోరారు. పౌర సరఫరాల కమీషనర్ స్పందించి సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఆరేపల్లి సమ్మయ్య, ఆరేపల్లి ఎల్లయ్య, దాసరి సాంబయ్య, కట్కూరి కుమార్, మొలుగూరి



ఐలయ్య, ఆరేపల్లి శ్రీనివాస్, శీలపాక నాగరాజు ముత్యాల మధు, గుర్రం నర్సయ్య, కట్కూరి శ్రీనివాస్, సరిగొమ్ముల రాజేందర్, జన్నె సుమన్, ఆరెపల్లి వినోద తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్

## పెంపు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

### బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు



టేకుమట్ల జనవరి 03 మేజర్ న్యూస్ సూర్య : భారత దేశవ్యాప్తంగా రైతన్నలకు పెట్టుబడి సాయం కింద కేంద్ర ప్రభుత్వం అందించే ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి రూ. 6 వేల నుండి 10 వేలకు పెంచడం పట్ల రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు టేకుమట్ల మండల బిజెపి ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు అన్నారు. శుక్రవారం ఆయన టేకుమట్ల మండల కేంద్రంలో మాట్లాడుతూ కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతన్నల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, అవి సమర్థవంతంగా అమలు అవుతున్నాయనిఆయన తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలతో తల్లడిల్లుతున్న రైతన్నలను ఆదుకోవడానికి ఫసల్ బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. దీని పరిధిని కూడా పెంచిందన్నారు. దీనికి 69,515 కోట్లు కేటాయించింది అన్నారు. ఈ పథకంతో నాలుగు కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది అని ఆయన అన్నారు. రైతుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉన్న ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అని, దేశ ప్రజలందరికీ అన్నం పెట్టేందుకు శ్రమించే రైతన్నలను గుర్తించి 2025 మొదటి కేంద్ర క్యాబినెట్ భేటీని రైతు సంక్షేమం కోసం శ్రేయస్సు కోసం అంకితం చేయడం బిజెపి ప్రభుత్వం గొప్పతనం అని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని కొనియాడారు. రాబోయే రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కార్యకర్తలు అందరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.


## చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ

## మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్



టేకుమట్ల జనవరి 03 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం ద్వారక పేట గ్రామానికి చెందిన చేపూరి లావణ్య రత్నాకర్ దంపతుల కూతురు శారీ ఫంక్షన్( నూతన వస్త్ర ఫల పుష్ప అలంకరణ ) కి టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్, నాయకులతో కలిసి హాజరై చిన్నారిని ఆశీర్వదించి జ్ఞాపిక అందజేశారు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కత్తి సంపత్ గౌడ్,మండల ఓబీసీ అధ్యక్షులు తోడేటి కుమార్ ,గ్రామ శాఖ అధ్యక్షులు చిటికెల సుధాకర్ యూత్ అధ్యక్షులు చిటికెల నరేందర్ రెడ్డి.చేపూరి విజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బుడిగె సతీష్‌గౌడ్



గూడూరు జనవరి 3 మేజర్ న్యూస్ (సూర్య):నూతన సంవత్సరం సందర్భంగా హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను శుక్రవారం రోజున మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా బీసీల సమస్యలపై చర్చించారు. అదేవిధంగా గౌడ్ సామాజిక వర్గానికి సముచిత ప్రాధాన్యమివ్వాలని కోరారు. అనంతరం మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ... బీసీలకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తోందని, దానికి ఉదాహరణ తానేనని చెప్పుకొచ్చారు. రానున్న రోజుల్లోనూ బీసీలకు అన్నివిషయాల్లోనూ సముచిత స్థానం కల్పిస్తుందని చెప్పారు. గౌడ్‌కులస్తులకు తప్పకుండా ప్రాధాన్యత ఇస్తూ న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతం కోసం.. అత్యంత కష్టసమయాల్లోనూ బుడిగె సతీస్ లాంటి యువనాయకులు ఎంతో కష్టపడ్డారని, డిజిటల్ సభ్యత్వ నమోదులో బుడిగె సతీష్ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచి, అందరికీ స్ఫూర్తిగా ఉన్నారని పేర్కొన్నారు.

## పిల్లి శ్రీనివాస్ దాతృత్వం

## విద్యార్థుల అల్పాహారం కోసం రూ.3 వేలు అందజేత



కేసముద్రం,జనవరి 3, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం, ఉప్పరపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లోని 10వ, తరగతి విద్యార్థుల అల్పాహారం కోసం ఆర్ఎంపీ,పీఎంపీల సంఘం కేసముద్రం మండల అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్ రూ.3 వేలు ఆర్థిక సహాయం అందజేసి తన దాతృత్వాన్ని చాటు కున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రజలు పిల్లి శ్రీనివాస్ ను అభినందించగా, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం,గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీఎం ను కలిసిన రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్



కురవి జనవరి 3,మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్ గురువారం ఉదయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# అణచివేతకు గురైన మహిళావర్గంకోసం జీవితాన్ని అర్పించిన గొప్ప మహిళ సావిత్రిబాయి పూలే



## బీసీరాజ్యాధికారసమితిమండలఅధ్యక్షులు ఘనంగా సావిత్రిబాయి192 జయంతి వేడుకలు

నెల్లికుదురు జనవరి 3 మేజర్ న్యూస్(సూర్య) సాంఘిక సమానత్వం కొరకు,అణచివేతకు గురైన మహిళా వర్గాల కొరకు తన జీవితాన్ని అర్పించిన గొప్ప వ్యక్తిసావిత్రిబాయి పూలే అనిబీసీ రాజ్యాధికార సమితి మండల అధ్యక్షులువరిపెల్లి ఉప్పలయ్య అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని గెస్ట్ హౌస్ లోబీసీ రాజ్యాధికార సమితి మండల అధ్యక్షులు ఉప్పలయ్య అధ్యక్షతన సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి,నివాళులర్పించి192 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లతో కలిసి ఉప్పలయ్య మాట్లాడుతూసాంఘిక సమానత్వం కొరకుకృషి చేస్తూ మహిళావిద్యకు ప్రాధాన్యం కల్పించిన మహనీయురాలుసావిత్రిబాయిపూలేఅనికొనియాడారు.ఈ కార్యక్రమంలోమాల మహానాడు జాతీయ కార్యదర్శి అశోదభాస్కర్,పెరుమాండ్ల బాబు గౌడ్,సట్ల యాకయ్య,హెచ్ రవి,రత్నపురపు యాకయ్య,గుగులోతు చంద్రు,జగన్, ఆకుల వెంకటేశ్వర్లు,ఆకుల నరసయ్య,మామిడాల లోకేష్,మాజీ ఎంపిటిసి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు వారి సేవలు అభినందనీయం

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానానికి ఎదగాలి







## పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళాధర్

తొర్రూరు జనవరి 03 మేజర్ న్యూస్ (సూర్య)సమాజ సేవే లక్ష్యంగా సమాజంలోని అవసరార్థులను గుర్తించి, బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందిస్తున్న లయన్స్ క్లబ్ ఆఫ్ తోరూర్ వారి సేవలు అభినందనీయమని, ఔతాపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళాధర్ అన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు లయన్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో సీనియర్ లయన్, ఐ క్యాంపు చైర్మన్ లయన్ మన్నూరు కోటయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని, వారి ఆర్థిక సహాయంతో అవుతాపురం పాఠశాలలోని 33 మంది విద్యార్థులకు సుమారు 14 వేల రూపాయల విలువగల స్టడీ మెటీరియల్ను ప్రధానోపాధ్యాయులు సమక్షంలో విద్యార్థులకు అందించారు. ఉపాధ్యాయులు విద్యార్థులు లయన్ కోటయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అధ్యక్షులు లయన్ నవీన్ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు, మాలాంటి లయన్స్ క్లబ్స్ వారు అందిస్తున్న సేవలను సదుపాయాలను వినియోగించుకొని, పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానానికి ఎదిగి తమ తల్లిదండ్రులకు, విద్య నేర్పిన గురువులకు మాతృభూమికి ,మంచి పేరు తీసుకురావాలని కోరినారు. ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న విద్యార్థులు మట్టిలో మాణిక్యాలని అన్నారు విద్యార్థులకుఎంతో కొంత సేవ చేసినందుకు తృప్తిగా ఉందని లయన్ కోటయ్య అన్నారు .ఈ కార్యక్రమంలో కోశాధికారి లయన్ శంకర్, సభ్యులు వేణుమాధవ్,ఉపాధ్యాయులువిద్యార్థులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



పర్వతగిరి (జనవరి3)సూర్య న్యూస్కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ఆవిష్కరించారు. .మండల కేంద్రంలోని ప్రముఖ యాత్ర కొనసాగింపు స్థలం అన్నారం షరీఫ్ దర్గా వద్ద కాంగ్రెసు పార్టీ కార్యకర్త,ఎమ్మెల్యే నాగరాజు అభిమాని,ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు వంగ రాంబాబు గౌడ్ ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమలలో చురుగ్గా పాల్గొంటున్న రాంబాబు గౌడ్ ను పలువురు అభినందించారు.. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొడుగు భిక్షపతి, యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు గొడుగు వినయ్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గొడుగు రమేష్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,ఈరగాని అఖిల్ అశ్విని గాడిపెల్లి రాజబాబు,రెబెల్లి దయాకర్ , ,సీనియర్ నాయకులు, మోటపోతుల సారంగాపాణి, ఈరగాని సాంబయ్య, మోటపోతుల సుదర్శన్, నాయకులు , ,రవీందర్, బోలె, మహబూబ్ అలీ,రహమత్,బాబు,తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఆర్డిఓ నారాయణ,తహసిల్దార్లు



**ఆర్టికల్ రాసి కలెక్టర్ కు బహుమతి అందజేసిన నడికూడ తహసిల్దార్ నాగరాజు**

పరకాల రూరల్ జనవరి 3 మేజర్ న్యూస్: 2025 నూతన సంవత్సర ఆరంభం అయినా శుభ సందర్భంగా పరకాల రెవెన్యూ డివిజన్ అధికారి డాక్టర్ కే నారాయణ. మరియు పరకాల డివిజన్ తహసీల్దార్ లు గురువారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్యను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నడికుడ మండల తహసిల్దార్ గుండాల నాగరాజు జిల్లా కలెక్టర్ ప్రావీణ్యపై ఒక ఆర్టికల్ రాసి అట్టి ఆర్టికల్ ను కలెక్టర్ కు ఆర్డీవో నారాయణ మరియు డివిజన్ తహసిల్దార్ లా చేతుల మీదుగా బహుమతి అందజేయడం జరిగింది. కలెక్టర్ ప్రావిణ్య ఆర్టికల్ చూసి హర్షం వ్యక్తం చేస్తూ ఆర్డిఓ కు మరియు పరకాల డివిజన్ తహసిల్దారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. .

## పత్తి కట్టెను రైతులు కాల్చకూడదు

## కెవికె కోఆర్డినేటర్ డాక్టర్ రాజన్న






వరంగల్ ప్రతినిధి జనవరి3 మేజర్ న్యూస్ (సూర్య)పత్తి పంట కాలం అయిపోయిన తర్వాత రైతులు పత్తి కట్టెను భూమి లో కాల్చీవేయకూడదని ఒక వేళ అలా చేస్తే రైతులు భాగ నష్టపోతారని కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ రాజన్న అన్నారు.ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ రైతులు పత్తి కట్టెను కాలచకూడదని,ఆ కట్టెను భూమిలో ముక్కలు చేసే యంత్రాలతో ముక్కలు చేసి భూమి లో కలుపాలని రైతులకు తెలిపారు.దాని వలన భూమిలో సేంద్రియ ఎరువులు తయారు అవుతాయని అన్నారు. మిగిలిపోయిన పత్తికట్టెను తొలగించకపోవడం వల్ల పత్తి రైతులకు నష్టం జరుగుతుందని తెలిపారు.అలాగే గులాబీరంగు పురుగు భూమి లో ఉండి తర్వాతి పంటకు పురుగు సోకి పంట నష్టానికి కారణమవుతున్నదీ అన్నారు.అలాగే చాల మంది రైతులు పత్తి కొయ్యను కాల్చడం వలన పొగ వచ్చి వాతావరణ కాలుష్యం ఉష్ణోగ్రతలు సమస్యలు తలెత్తుతాయి అన్నారు.కాబట్టి కాటన్ షెడ్డర్ యంత్రంతో కలియ దున్నడం వలన సేంద్రియ ఎరువుగా కూడా ఉపయోగ పడుతుంది అన్నారు.ఈ యంత్రాన్ని కేంద్రీయ పత్తి పరిశోధన స్థానం,నాగపూర్ వారు కృషి విజ్ఞాన్ కేంద్రం, మామునూరుకి అదిక సాంద్రత పత్తి సాగు స్కీంలో భాగంగా అందజేయడం జరిగింది.ఈ యంత్రాన్ని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. రాజన్న ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రంలో పత్తి పంటలో ప్రదర్శన చేసి చూపించారు. ఈ సందర్భంగా డా. రాజన్న కాటన్ షెడ్డర్ యంత్రం దాదాపు లక్షన్నర నుండి రెండు లక్షల రూపాయలకు మార్కెట్లో దొరుకుతుందని, ఈ యంత్రంతో గంటన్నరలో ఎకరం విస్తీర్ణంలో పత్తికట్టెను తొలగించవచ్చని, ఇందుకు ఆరు నుంచి ఏడు లీటర్ల డీజిల్ ఖర్చవుతుందని రైతులకు తెలిపారు.ఈ యంత్రాన్ని ఎలా ఉపయోగించాలో వివారించారు.యంత్రాన్ని వాడడం వల్ల కూలీల కొరతను కూడా అధిగమించవచ్చని రైతులకు తెలిపారు. అలాగే ఈ యంత్రం కృషి విజ్ఞాన కేంద్రం మామునూరులో అందుబాటులో ఉంటుందని కావలిసిన రైతులు తీసుకెళ్ళి ఉపయోగించుకోవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా. సౌమ్య మరియు డా. రాజు, యంగ్ ప్రొఫెషనల్స్ హర్ష రెడ్డి, సాయిచంద్, సుశృత్ ఇతర రైతులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**సావిత్రిబాయి పూలే జయంతి రోజు మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరపడం హర్షనీయం**

**మహిళా ఉపాధ్యాయురాలను సన్మానించిన ఎంపీడీవో ఆంజనేయులు**





పరకాల రూరల్ జనవరి 3 మేజర్ న్యూస్:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం పరకాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి యస్ రమాదేవి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా యంపిడిఓ పెద్ది ఆంజనేయులు పాల్గొన్నారు . అనంతరం సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగడానికి గాను ఎన్నో అవమానాలు అవహేళనలు ఎదుర్కొని జీవితాన్ని త్యాగం చేశారని మహిళల కోసం విధ్యాలయాలు ఏర్పాటు చేయడంలో విశేష కృషి చేశారని వారి బాటలో పయనించి మహిళా ఉపాధ్యాయులు కష్టపడి పనిచేసి సమాజాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని మహిళా ఉపాధ్యాయురాలు లు రమాదేవి, షీలా,కళ్యాణి, మమత, స్వాతి, అరుణాదేవి లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షకులు సిహెచ్ శైలశ్రీ, ఏపిఓ ఇందిర, జూనియర్ అసిస్టెంట్ ప్రియాంక .టెక్నికల్ అసిస్టెంట్ సుమలత. ఉపాధ్యాయులు బిక్షపతి, రాణా,పంచాయతీ కార్యదర్శులు, ఈజియస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు







తరిగొప్పుల జనవరి 3 మేజర్ న్యూస్ (సూర్య)మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు రవీందర్ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, మహిళలు విద్యను అభ్యసించేలా ఎనలేని కృషిచేసిన గొప్ప మహిళ సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగాహమండల విద్యాధికారి నెలుట్ల జానకి పాల్గొని ప్రసంగించారు. సావిత్రి బాయి పూలే మహారాష్ట్ర లోని సతారా జిల్లా కందారా తాలూక లోని నయాగావ్ గ్రామంలో జన్మించారు. సావిత్రి బాయి పూలే భారతదేశం లోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటు పడిన సంఘ సంస్కర్త, మహిళా చైతన్య మూర్తి అని హసమాజంలో రుగ్మతలు రూపు మాపడానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమకారిణి సావిత్రి భాయి పూలే అని, మహిళాభ్యుదయం కోసం, విద్య కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన దేశంలోనే తొలి ఉపాధ్యాయిని సావిత్రి భాయ్ పూలే, కుల మత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి, ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని, సామాజిక ఉద్యమకారిణిగా అంతకుమించిన మానవతా వాదిగా సేవల%శీ%దించిన సాహస వీర నారీమణి సావిత్రి బాయి పూలే. ఆమె జీవితం నేటి మహిళా లోకానికి స్ఫూర్తిదాయకం అని తెలిపారు. మండలంలోని వివిధ పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులకు ఆట పోటీలను నిర్వహించి బహుమతుల ప్రధానం తోపాటు మహిళా ఉపాధ్యాయులందరికీ శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తరిగొప్పుల మండల తహసిల్దార్ ఎం నాగేంద్ర చారి, తరిగొప్పుల గ్రామ కార్యదర్శి బండి భాగ్యలక్ష్మి, పాలెపు విజయ,గాదె జోసెఫ్ బేబి, మచ్చ చిరంజీవులు, తాటిపెల్లి పద్మ, ఆవుల అమర్నాథ్, దొంతుల శ్రీనివాస్, గూడ నాగరాణి,మారోజు కవిత శ్రీ, నాగవెల్లి అనిత, అజహర్ సుల్తానా,తెజావత్ శ్రీనివాస్, పుప్పాల సుమలత, యం రవి,పాకాల కుమారస్వామి, గోపగాని సంధ్య, జంగబాబు, వై వెంకటరెడ్డి, కౌడ లక్ష్మీనారాయణ, ఆకుల రాజ నరేష్, శ్రీధర్ రెడ్డి తోపాటు మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయినిలు తదితరులు పాల్గొన్నారు.

# నడికూడలో పిఆర్టియు క్యాలెండర్ ఆవిష్కరణ

పరకాల రూరల్ జనవరి 3 మేజర్ న్యూస్:పిఆర్టియు నడికూడ మండల శాఖ అధ్యక్షులుఅచ్చ సుదర్శన్, ప్రధాన కార్యదర్శి కటుకోజ్వాల సతీష్ ఆధ్వర్యంలో నడికుడ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి హనుమంతరావు, హనుమకొండ జిల్లా పిఆర్టియు ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో పిఆర్టియు సంఘం ముందు ఉంటుందని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలను




చెల్లించే విధంగా జిల్లా శాఖ, రాష్ట్ర శాఖ పనిచేస్తుందని, త్వరలో పిఆర్సి ఇప్పించడానికి కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గొట్టెముక్కుల శ్రీనివాస్ రెడ్డి, మోడెం రాజేందర్ బాబు, నన్నేసాహెబ్, రాష్ట్ర బాధ్యులు బురుగు శంకర్, బాలాజీ, జిల్లా బాధ్యులు శరత్ గౌడ్, బేబీ రాణి, సురేష్, ఉపాధ్యాయులు మాధవి, జయ, జోష్ణ శారద, రాజు, లింగమూర్తి, జగదీశ్వర్, తిరుపతి, శ్రావణ్ కుమార్, శివకుమార్, కుమారస్వామి పాల్గొన్నారు.

## చర్లపల్లిలో రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





పరకాల రూరల్ జనవరి3 మేజర్ న్యూస్:సావిత్రి భాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయం అని ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ అన్నారు శుక్రవారం నడికుడ మండలంచర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మరియు ఉపాధ్యాయ బృందం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ సావిత్రి భాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయం అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రి భాయి పూలే జన్మదినమైన జనవరి 3 ను మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా ప్రకటిస్తూ జిఎడి శాఖ జి.ఓ 9 ని ఈరోజు 2.1.2025 జారీ చేయడాన్ని అభినందిస్తున్నాను. ఇది సముచిత నిర్ణయం.భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా బాలికల విద్య కొరకు కృషి చేసారు. ఆనాటి పురుషాధిక్య సమాజంలో బాలికలకు విద్య నేర్పడమంటే, సమాజాన్ని ఎదిరించి నిలబడే తెగువ గల వారు మాత్రమే ముందుకు వెళ్ళారు. అటువంటి తెగువ, ధైర్యం గల సాహసి సావిత్రి భాయి పూలే. భర్త జ్యోతి బాపూలే ఇతోధిక ప్రోత్సాహమున్నప్పటికి, వీరి సాహసమే ఉపాధ్యాయురాలిగా నిలిపిందని అన్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో లోని అంగన్వాడిలో పనిచేస్తున్న భీముడి లక్ష్మి టీచర్ ని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. తరువాత చర్లపల్లి పాఠశాలలో డీఎస్సీ 2024 ద్వారా నియామకమైన ఉపాధ్యాయుడు కంచ రాజు కుమార్ తన మొదటి సాలరీ నుండి విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్స్, ఎరైజర్స్ ,షార్ప్ నర్స్, స్కేల్స్ ,క్రేయాన్స్ విద్యార్థులకు బహుమతులుగా ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అచ్చ సుదర్శన్ బత్తుల రవీందర్ ,కంచ రాజు కుమార్ లకావత్ దేవా , అంగన్వాడీ టీచర్ బీముడి లక్ష్మిపాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగాసావిత్రిబాయి పూలే జయంతి



గూడూరు జనవరి 3 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతిని జరుపుకున్నారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ పరశు రాములు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ప్రతి మహిళాకు ఆదర్శమని ప్రతి విద్యార్థిని సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకొని విద్యను అభ్యసించాలని చదువుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు గురించి వివరించడం జరిగింది అలాగే అధ్యాపకులు అధ్యాపక బృందం మాట్లాడుతూ విద్య యొక్క గొప్పదనాన్ని దానివల్ల జరిగే ప్రయోజనాల గురించి వివరించడం జరిగింది ఆనాటి కాల పరిస్థితులను అధిగమించి సావిత్రిబాయి పూలే విద్యనుఅభ్యసించి అందరికీ ఆదర్శప్రాయులయ్యారని ఆమెను కొనియాడారు ఈ కార్యక్రమములో ఎన్ఎస్ఎస్ పిఓ సిహెచ్ చిట్టిబాబు మరియు అధ్యాపకులు పూర్ణిమ అరవింద్ శ్రీధర్ సింగ్ ఆనంద్ కుమార్ గీత రమేష్ మహేందర్ కృష్ణ అనురాధ సతీష్ మమత సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# పులిగిల్ల ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు





పరకాల రూరల్ జనవరి 3 మేజర్ న్యూస్:సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా నడికుడ మండలం పులిగిల్ల ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయినీలుగా పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు కవిత ఆదిలక్ష్మి ఉపాధ్యాయులు మరియు విద్యార్థులందరూ ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే బడుగు బలహీన వర్గాలకు కుల మతాలకు అతీతంగా విద్యా కోసం చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు లింగ వివక్షత కుల అసమానతల పై సావిత్రిబాయి పూలే చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని సీనియర్ ఉపాధ్యాయులు సతీష్ .పేర్కొనడం జరిగింది ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే యొక్క బయోగ్రఫీని విద్యార్థులకు ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంపత్ రెడ్డి. ఉపాధ్యాయులు ప్రదీప్. రాజేష్ .నిరోషా.అంగన్వాడి టీచర్స్ రాజేశ్వరి. మరియు సూరమ్మ. పాల్గొనడం జరిగింది

## సావిత్రి బాయ్ పూలే ఆశయాలను కొనసాగించాలి



హసన్పర్తి, జనవరి 3, మేజర్ న్యూస్ (సూర్య).గ్రేటర్ వరంగల్ 1 వ డివిజన్ ముచ్చేర్ల లో తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు, గొప్ప సంఘసంస్కర్త, రచయిత్రి, సావిత్రిబాయి పూలే 194 వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. సందర్భంగా చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. భారతీయ సమాజంలో అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప సంఘసంస్కర్త, ఉపాధ్యాయుని, రచయిత్రి మన సావిత్రిబాయి పూలె అనికులమతాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ఘనత సావిత్రిబాయి పూలె గారిదేనని, 1848 లోనే అస్పృశ్యత , అంటరానితనాన్ని ఎదుర్కొంటున్న సమాజానికి బ్రాహ్మణుల ఆంక్షలను ఉల్లంఘించి అట్టడుగు వర్గాల ప్రజలకు విద్యాభ్యాసం నేర్పించిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు.1852లో సేవా మండల్ అనే సంఘాన్ని స్థాపించి మహారాష్ట్రలో భర్త పూలే స్థాపించిన 'సత్యశోధక 'సమాజ ఉద్యమంలో సావిత్రీ భాయి కీలక పాత్ర పోషించి అంటరానితనానికి వ్యతిరేకంగ పోరాడిన ఆమె అని అన్నారు. మహిళా చైతన్యానికి , మూఢనమ్మకాలకు సతీసహగమునకు వ్యతిరేకంగా పోరాడారు. వితంతు పునర్వివాహాల కొరకు ఉద్యమించి కుల వ్యవస్థ ను వ్యతిరేకించిన మహిళ సావిత్రీ భాయ్ మహిళా జాతి అభ్యున్నతికి , స్త్రీ శక్తికి మారుపేరు మన సావిత్రిబాయి పూలే .వారి ఆదర్శాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిర్ర శ్రవణ్, రాజ్ కుమార్, వెంకటేష్, రవి కిరణ్, రాము, గణేష్ , గోపి, వంశి, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతికి అలంకరణ ముగ్గులు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట, జనవరి 3,మేజర్ న్యూస్ (సూర్య):గోక లీలావతి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ముగ్గుల పోటీల పోస్టర్ ఆవిష్కరించిన న ర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి. ముగ్గుల పోటీల పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి అంటేనే గుర్తుకు వచ్చేది ముగ్గులు , ఆ ముగ్గులను గౌరవిస్తూ పోటీలు నిర్వహిస్తున్న గోక లీలావతి ట్రస్ట్ చైర్మన్ గోక వినోద్ బాబు, స్వప్న దంపతులను అభినందించారు.నర్సంపేట పట్టణంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా గత పది సంవత్సరాలుగా గోక లీలావతి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి 2025 ముగ్గుల పోటీల్లో స్థానిక మహిళలు ఉత్సాహంగా పాల్గొని ముగ్గుల పోటీలను విజయవంతం చేయాలని కోరారు. ఈ పోస్టర్ రిలీజ్ కార్యక్రమంలో గోక లీలావతి ట్రస్ట్ చైర్మన్ గోక వినోద్ బాబు, స్వప్న, దంపతులను గోక లీలావతి ట్రస్ట్ అధ్యక్షులు గోక రామస్వామి పాల్గొన్నారు.

## తోటి మిత్రునికి అండగా మేమున్నాం అంటూ



శాయంపేట,జనవరి 3, ( సూర్య న్యూస్ ) : తమతో పాటు చదువుకున్న 2007 - 2008 బ్యాచ్ కి చెందిన మిత్రుడు పోరండ్ల గోపి తల్లి పోరండ్ల చంద్రకళ ఇటీవల పక్షవాతంతో బాధపడుతున్నదని తెలుసుకున్న తోటి మిత్రులు శుక్రవారం గోపి ఇంటికి చేరుకుని వారి తల్లిని పరామర్శించి తమ బాధ్యతగా 33400 రూపాయలను వైద్య ఖర్చుల నిమిత్తం గోపి తల్లి పోరండ్ల చంద్రకాళ కు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమతో పాటు చదువుకున్న మిత్రుల కుటుంబాలకు ఎలాంటి ఆపద వచ్చిన మేము ఉన్నామని ధైర్యాన్ని కల్పిస్తూ, ఇకముందు కూడా తోటి మిత్రులకు సహాయ సహకారాలు అందజేస్తు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేణు, శివశంకర్, సామల క్రాంతి, ఖ్యాతం రాకేష్, రాజు పాల్గొన్నారు.

# దేశ మహిళ తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే





**- స్త్రీల విద్య వ్యాప్తి కోసం దేశంలో 52 పాఠశాలలో ప్రారంభించిన మహానీయురాలు**

**- ఎంజెపి బాలుర గురుకుల పాఠశాలలో ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం**

**- మహిళలు సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకోవాలి**

**ఎంజెపి ప్రిన్సిపల్ డాక్టర్ తాడూరి రవీందర్**

కమలాపూర్ జనవరి 03 మేజర్ న్యూస్ సూర్య :- దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త, స్త్రీల అభ్యుదయం కోసం,స్త్రీలకు చదువుతోనే గుర్తింపు ప్రాధాన్యత లభిస్తుందని దేశానికి చాటిన సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో శుక్రవారం కమలాపూర్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.రవీందర్, వైస్ ప్రిన్సిపల్ మంగ ,డిప్యూటీ వార్డేన్ సరితా భాయీ ,ఇతర మహిళా ఉపాధ్యాయునిలు సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ తాడూరి రవీందర్ మాట్లాడుతూ స్త్రీలకు చదువుతోనే సాధికారత సాధ్యమని వారి అభివృద్ధికి కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ప్రస్తుత సమాజంలో పురుషులతో పాటు మహిళలు అన్ని రంగాల్లో పోటీపడి రాణిస్తున్నారని చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. స్త్రీల విద్య వ్యాప్తి కోసం దేశంలో 52 పాఠశాలలను ప్రారంభించడం గొప్ప విషయమన్నారు. అట్టడుగు వర్గాలు, మహిళలకు చదువు, సంపద వంటి సమస్త హక్కులు నిరాకరింపబడిన ఈ దేశంలో ఆనాటి సమాజపు కట్టుబాట్లను బ్రాహ్మణవాద సాంప్రదాయాలను ఆధిపత్య వర్గాలను ధిక్కరించి 1848 బహుజన వర్గాల కోసం పాఠశాలను ప్రారంభించారని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఆమె ఆశయ సాధన కోసం పాటుపడాలని మహిళలోకానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులు సావిత్రిబాయి పూలే పేరిట చేసిన సంగీత నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. తదనంతరం పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయినీలను శాలువాతో ఘనంగా సత్కరించారు. మహిళా ఉపాధ్యాయులు రేణుక, సుమలత,శ్రీవాణి,దీప,శిరీష, స్రవంతి,మానస, ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**- యూనియన్ అధ్యక్షులు వెల్లుట్ల నారాయణ హమాలి కార్మికుడికి ఈఎస్ఐ కార్డు ఇవ్వాలి**

**- కొనసాగుతున్న నిరవధిక సమ్మె**

మరిపెడ,జనవరి 03,మేజర్ న్యూస్(సూర్య):సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సివిల్ సప్లై హమాలీ యూనియన్ అధ్యక్షులు నారాయణ అన్నారు.తమ డిమాండ్ల ను పరిష్కరించాలని సివిల్ సప్లై హమాలీ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) ఆద్వర్యంలో హమాలీ కార్మికులు మరిపెడ మండల కేంద్రంలోని సివిల్ సప్లై గోదాం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం మూడోవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ పెంచిన హమాలీ రేట్ల జీఓను వెంటనే అమలు చేయాలని,410 జిఓ ప్రకారం హమాలి కార్మికులను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు.ప్రతి హమాలి కార్మికుడికి ఈఎస్ఐ కార్డు వెంటనే ఇవ్వాలని,దిగిపోయిన హమాలికి వెంటనే పించన్ ఇవ్వాలన్నారు.గోదాంలో పనిచేసే హమాలికి ఏదైనా దెబ్బ తగిలితే వెంటనే భీమా అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షుడు పి.వెంకన్న,కార్యదర్శి మల్లెపాక యాకన్న,ఉపాధ్యక్షుడు ఎం. వెంకన్న, కోశాధికారి అంజి,సభ్యులు కార్తీక్, వెంకటేష్, వెంకన్న,బద్రు,హనుమంతు, వెంకన్న, వీరన్న,రమేష్,మధు,రమేష్, ఎల్.వెంకన్న,సైదులు,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నాయుడు పంపు సర్కిల్లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



వరంగల్ ప్రతినిధి జనవరి3 మేజర్ న్యూస్ ( సూర్య)ఖిలా వరంగల్ మండలం నాయుడు పంపు సర్కిల్లో (అంబేద్కర్ జంక్షన్)భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను బిఆర్ఎస్ పార్టీ, తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం లో చదువు కు దూరం అయిన ప్రతి ఒక్కరికి చదువు లో తల్లి సావిత్రిబాయి పూలే చదువు చెప్పారని అన్నారు.సావిత్రిబాయి పూలే ఈ దేశంలో పుట్టడం మనం చేసుకున్న పుణ్యం అన్నారు.ఈ జయంతి వేడుకల్లో భూంపల్లి జయశంకర్,ఎర్ర విజయ్ కుమార్,యాడాల జగపతి, వంగపురి సదానందం,జోరిక సదానందం, కలకోట్ల క్రాంతి,బోళ్ల రాజు, గొల్లపల్లి వీరస్వామి, గంపల గోవర్ధన్,తేలు రాకేష్, కర్ణాటక బిక్షపతి,ఎండి గౌస్. ఉసిల్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి



మరిపెడ,జనవరి 03,మేజర్ న్యూస్(సూర్య):భారతదేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త,మాతృమూర్తి సావిత్రిబాయి పూలే జన్మదినం పురస్కరించుకొని సీతారాంపురం ప్రాథమక పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో అణగారిన వర్గాల కోసం, ప్రత్యేకంగా మహిళల కోసం విద్యావ్యాప్తి కోసం విశేషంగా కృషి చేసిందని అన్నారు.సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని అందరూ చక్కని విద్య నేర్చుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు.మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్బంగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను సన్మానించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గుగులోత్ మంగిలాల్,లింగాల మహేష్ గౌడ్,కవిత,వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మి,సందీప్ కుమార్,సారిక విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## నడికుడ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**ఉపాధ్యాయురాళ్లను సన్మానించిన అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తాళ్లపల్లి స్రవంతి**



పరకాల రూరల్ జనవరి 3 మేజర్ న్యూస్: నడికుడ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సంఘం సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాళ్లుగా పనిచేస్తున్న జయ సుమలత జోష్ణ శారద లను అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తాళ్లపల్లి స్రవంతి మహిళా శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు మాట్లాడుతూ బాలికలు చదువులో ముందంజలో ఉండాలంటే మహిళలు విద్యావంతులు అయితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలని విద్యార్థులు వారి అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి శ్రావణ్ శ్రీనివాస్ తిరుపతి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. .

### పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

### - వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి

### - జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



మరిపెడ,జనవరి 03,మేజర్ న్యూస్(సూర్య):పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రాథమిక వైద్య అధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు.శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలోని బాలవికాస కార్యాలయంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు.దోమలు నీటి నిల్వల్లో వృద్ధి చెందుతాయని,దోమల నియంత్రణతో వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడంతో పాటు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకుని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఆరోగ్య నియమాలను ప్రతిఒక్కరూ పాటిస్తూ వ్యాయామం చేయాలని సూచించారు.ఈ వైద్య శిబిరంలో 150 మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎంఎల్ హెచ్ పి సిరి, సూపర్వైజర్లు సుదర్శన్, ఆచార్యులు,ఏఎన్ఎం ఝాన్సీ,జనవికాస సంస్థ మండల కోఆర్డినేటర్లు గంధసిరి ఉపేంద్ర,జుజ్జూరి ఉపేంద్ర దోనికెన ఉపేంద్ర, ఆశా కార్యకర్తలు జ్యోతి,లలిత,పద్మ తదితరులు పాల్గొన్నారు.

### కేటీఆర్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన పెద్ది



నర్సంపేట, జనవరి 3, మేజర్ న్యూస్ (సూర్య): నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని హైదరాబాద్ లోని తన నివాసం నందు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేసిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి . మరియు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి . ఈ సందర్భంగా నియోజకవర్గ లో తాజా రాజకీయ పరిస్థితులు, రాబోయే ఎన్నికల గురించి చర్చినట్టు సమాచారం.

### ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శిగా మాదాసి కుమారస్వామి ఎన్నిక



ధర్మసాగర్ డిసెంబర్ 3 (మేజర్ న్యూస్) హనుమకొండ జిల్లా ధర్మసమాజ్ పార్టీ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ధర్మ సమాజ పార్టీ జిల్లా కమిటీ విస్తరణలో భాగంగా హనుమకొండ జిల్లా ధర్మ సమాజ పార్టీ జిల్లా అధ్యక్షులు మంద రమేష్ మహారాజు జిల్లా కమిటీ లోకి బొంకూరి రాజు మహారాజ్ మరియు మాదాసి కుమారస్వామి లను జిల్లా కార్యదర్శులుగా నియమించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రాష్ట్ర కార్యదర్శి సాయి బాబా , రాష్ట్ర కమిటీ సభ్యులు చుక్క రత్నాకర్ లు పాల్గొన్నారు. ధర్మసాగర్ మండలం పార్టీ అధ్యక్షునిగా కొనసాగిన తెలుకుర్తి గ్రామానికి చెందిన కుమారస్వామి జిల్లా పార్టీ కార్యదర్శిగా నియమించిన పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# సోషల్ మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం



వరంగల్ , జనవరి 0 3, మేజర్ న్యూస్ సూర్య,వరంగల్, ఖిలా వరంగల్ మండలాల్లో పనిచేస్తున్న సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్స్ మహిళా ఉపాధ్యాయులను ఉర్సు సోషల్ కాంప్లెక్స్ సోషల్ ఫోరం వారు శుక్రవారం సాయంత్రం ఘనంగా సన్మానించారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మహిళ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సన్మానం పొందిన మహిళ ఉపాధ్యాయులలో చంద్రకళ, శోభారాణి, చంద్రకళ, వెంకట్రాజమ్మ, కళావతి, సంధ్యారాణి, నిర్మల, భారతి, రాజకుమారి, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధరావత్ పోచారం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో.. ఉర్సు సోషల్ కాంప్లెక్స్ సోషల్ పురం గౌరవాధ్యక్షులు ఎం భూపాల్, అధ్యక్షులు పెరుమాండ్ల సాంబమూర్తి, ప్రధాన కార్యదర్శి ఎం. బిక్షపతి, కోశాధికారి రంగాచారి, సెక్రటరీ కే. శ్రీనివాస్ రెడ్డి, ఆర్గనైజర్ సంపత్, ఆదేపు బిక్షపతి, గులాబ్ సింగ్, ఆకుతోట శ్రీనివాస్, స్వామి పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివి



హసన్ పర్తి, జనవరి 03 ,మేజర్ న్యూస్ సూర్య,భారత మాజీ ప్రధాని దివంగత డాక్టర్ మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివని వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ బాద్యులు కొనియాడారు. శుక్రవారం కాకతీయ విశ్వవిద్యాలయంలోని అర్దశాస్త్ర విభాగంలో వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో సొసైటీ అధ్యక్షులు ఆచార్య బి సురేష్ లాల్ అధ్యక్షతన దివంగత మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మౌనం పాటించారు. మన్మోహన్ సింగ్ భారత దేశానికి గొప్ప దార్శనికుడని, అయన ప్రవేశ పెట్టిన సరళీకృత ఆర్ధిక విధానాలు,సంస్కరణలతో భారత దేశాన్ని పరుగులు పెట్టించిన మహనీయుదు మన్మోహన్ సింగ్ అని సొసైటీ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ మొహమ్మద్ సిరాజుద్దీన్, ప్రధాన కార్యదర్శి శ్రీపాద సుధాకర్ రావు, కోశాధికారి డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,బాధ్యులు ఆచార్య కొక్కొండ విజయబాబు, ఘంటా రామిరెడ్డి,డాక్టర్ రవికుమార్ ఆచార్య, శనిగరపు రాజ్ మోహన్, డాక్టర్ అనితా రెడ్డి,సిద్దోజు విద్యాసాగర్,సాగంటి మంజుల, పగడాల సరళ, బిట్టవరం శ్రీమన్నారాయణ,,మైస ఎర్రన్న,డాక్టర్‌సుద్దాలవిద్యాసాగర్ పాల్గొన్నారు.

# సావిత్రి బాయి పూలే జీవితం నేటి మహిళ లకు ఆదర్శనీయం కావాలి



### -డి ఎల్ పి ఓ.పి కనకదుర్గ

కురవి జనవరి 3,మేజర్ న్యూస్ (సూర్య):ఆడవాళ్లు చదువు తోటే సమాజం లో ప్రగతిశీల మార్పు, సంపద చేకూరుతుందని, నమ్మి ఆచరణలో చూపిన సావిత్రి బాయి పూలే జీవితం నేటి మహిళలకు ఆదర్శనీయం కావాలని డి ల్ పి ఒ పి కనకదుర్గ అన్నారు.శుక్రవారం సీరోల్ మండలం తాళ్లసంకీస గ్రామం లో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవరావు ఆధ్వర్యంలో సామజిక వైతాలికురాలు సావిత్రిబాయి పూలే 134వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు.జ్యోతి ప్రజ్వలనఅనంతరం జరిగిన సమావేశంలో కనకదుర్గ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అగ్రస్థానంలో ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి పదములో నడుస్తుందని అన్నారు. సిరోలు మండల వైద్యులు, మాజీ సర్పంచి వార్డు సభ్యురాలు గ్రామపంచాయతీ మహిళా సిబ్బంది, ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇందిరమ్మ కమిటీ మహిళా సభ్యులు, ఆశ వర్కర్స్,అంగన్వాడీ టీచర్స్, ఆయాలు ఏఎన్ఎమ్స్, మహిళా కానిస్టేబుల్ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమం లో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి ప్రతాపని బిక్షమయ్య డాక్టర్ సంధ్యారాణి డాక్టర్ విరాజిత, రాజేందర్,విజయలక్ష్మి, సంధ్య, ఠాగూర్,ఇనుగుర్తి దేవయ్య నరేందర్, వనజ,సూరమ్మ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ లోవోల్టేజీ సమస్య పరిష్కారం



మరిపెడ,జనవరి 03,మేజర్ న్యూస్(సూర్య):విద్యుత్ లోవోల్టీజీ సమస్యను పరిష్కరించినట్లు మరిపెడ ఏఈ పావని తెలిపారు.మరిపెడ పట్టణం లోని బోడ అమృతండా సమీపంలో లోవోల్టీజీ సమస్య తో ప్రజలు ఇబ్బందులు పడు తుండడం తో సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా 100 కెవి ట్రాన్సఫార్మర్ ను శుక్రవారం ఏర్పాటు చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో సబ్ ఇంజనీర్ మహమూద్,ఫోర్ మెన్ యాకయ్య,ఎస్ ఎల్ ఐ ఉమా మహేశ్వరావు,లైన్ ఇన్స్పెక్టర్ లు యాకుబ్,వేమన,లైన్ మెన్ లు బికోజీ,మాలు నాయక్, ఏ ఎల్ ఎమ్ లు నాగమల్లు,భాస్కర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు ఫ్రూట్ అప్సర్, కట్టర్లు పాల్గొన్నారు.

## నిషేధిత చైనా మాంజా ను అమ్మిన, వినియోగించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు

### -జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 3,మేజర్ న్యూస్ (సూర్య ): జిల్లా పరిధిలో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ హెచ్చరించారు. జిల్లా పరిధిలో చైనా మాంజా విక్రయాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చైనా మంజాతో మనుషులతో పాటు పక్షులకు ప్రమాదం పొంచి ఉందన్నారు. చైనా మాంజా తో తలెత్తే అనర్థాల పై అందరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నైలాన్, సింథటిక్ దారాలు పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హాని చేస్తాయని అన్నారు. జాతీయ హరిత ట్రైబ్యునల్ ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలో చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందని అన్నారు.ఈ యొక్క చైనా మాంజా ను అమ్మినా, రవాణా చేసినా సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ లకు గాని డయల్ 100 గాని ఫోన్ చేసి తెలపాలని సూచించారు.

## సామాజిక విప్లవ వనిత సావిత్రిబాయి పూలే



మంగపేట, జనవరి 3, సూర్య(మేజర్ న్యూస్):సామాజిక విప్లవ వనిత సావిత్రిబాయి పూలే అని వర్కింగ్ జర్నలిస్ట్ ల సంఘం మంగపేట మండల ఉపాధ్యక్షులు చెట్టుపల్లి స్నేహ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని రాజుపేటలో ఎస్ఎఫ్ఐ మండలం కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించగా చెట్టుపల్లి స్నేహ కుమార్ హాజరై పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో అగ్రవర్ణ వ్యవస్థ ఆధిపత్యం వహిస్తున్న సమయంలో జ్యోతిబాపూలే చదువు నేర్చుకుని, తన భార్య సావిత్రిబాయి పూలేకి చదువు నేర్పి ఇంటి నుండే సమాజ మార్పును మొదలుపెట్టారని కొనియాడారు. కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ డివిజన్ కార్యదర్శి జాగటి రవితేజ, నాయకులు బాలు, చరణ్, స్వామి, మురళి సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

# జెడ్ పి హెచ్ ఎస్ పొగుళ్లపల్లి పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు





### బడుగుల విద్య కోసం పోరాడిన యోధురాలు సావిత్రిబాయి పూలే

### ప్రధానోపాధ్యాయులు, సిహెచ్ విష్ణువర్ధన్ రావు

కొత్త గూడ,జనవరి 03, (మేజర్ సూర్య (న్యూస్)బడుగుల విద్య కోసం పోరాడిన యోధురాలు సావిత్రిబాయి పూలే అని జడ్. పి. హెచ్. ఎస్. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిహెచ్. విష్ణువర్ధన్ ,రావుఅన్నారు. సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని రాష్ట్ర,ప్రభుత్వం, ఈసంవత్సరం నుండిమహిళాఉపాధ్యాయ దినోత్సవంగా,జనవరి, మూడునుప్రకటించింది. ఈసందర్భంగా పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చరిత్రను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగాప్రధానోపాధ్యాయులు, సిహెచ్ విష్ణువర్ధన్ రావు మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయులైన సావిత్రిబాయి పూలే దేశంలో మొట్టమొదట విద్యార్థినిల కోసం పాఠశాల ప్రారంభించిందని విద్యార్థులకు తెలిపారు. పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను పాఠశాలప్రధానోపాధ్యాయులు సిహెచ్ విష్ణువర్ధన్ రావు మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఘనంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో, ఉపాధ్యాయులు నెల్లుట్ల భాస్కర్, ఎన్ సుమన్, డి సుధాకర్, ఎం రాజ్ కుమార్, ఎండి పాషా మీయా, వి నర్సయ్య, ఓ సాంబయ్య, ఎం రాంబాబు, జె జుమ్మేలాల్, ఎం సూరయ్య, వి మదన్మోహన్, వి మాధవి, సిహెచ్ దేవి, బి శ్రీలత,టి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





### ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

### ఏఎంసీ వైస్ చైర్మన్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు

### గుగులోత్ భట్టునాయక్

దంతాలపల్లి,జనవరి03 (సూర్య మేజర్ న్యూస్): దంతాలపల్లి మండలంలోని రామానుజపురం గ్రామంలో శుక్రవారం ఏఎంసి వైస్ చైర్మన్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భట్టు నాయక్ ప్రభుత్వ విప్,డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశానుసారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చినటువంటి చెక్కులను మల్లం మహేష్,పులి పావని, బొడ్డు ఉపేంద్రలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు.అనంతరం గ్రామ యూత్ అధ్యక్షుడు సాయిని పరామర్శించారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు గురుపాల్ రెడ్డి,కొమ్మినేని సతీష్,మండల నాయకులు తండ రాములు,మాజీ ఎంపిటిసి నెమ్మది యాకయ్య,జానీ పాషా,నవీన్ రెడ్డి.పొన్నోటి బాలాజీ,మండల మహిళా అధ్యక్షురాలు ఓలాద్రి పద్మ వెంకట్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంపెట సురేష్ గౌడ్,మల్లం శ్రీను,మాజీ సర్పంచ్ ఓలాద్రి రమేష్ రెడ్డి,ఓలాద్రి వెంకట్ రెడ్డి,మల్లం బిక్షం గౌడ్,అక్కిరెడ్డి ప్రదీప్ రెడ్డి,బొడ్డు వెంకన్న,మల్లం భద్రయ్య,కొత్తపెల్లి రాములు,పుప్పాల ఉప్పలయ్య,ఆవుదొడ్డి కొండయ్య,ధర్మారపు నర్సయ్య,మట్టపల్లి బిక్షం,ధర్మారపు ఎల్లయ్య,వీరగాని రాజు,వీరన్న,సంపత్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంగ్లీష్ ఒలంపియాడ్,ఎలోక్యూషన్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



### ప్రధానోపాధ్యాయుడు వేణుమాధవ్ రెడ్డి

దంతాలపల్లి,జనవరి3 (సూర్య మేజర్ న్యూస్):తెలంగాణ ఇంగ్లీష్ ఒలంపి యాడ్,ఎలోక్యూషన్ కాంపిటీషన్స్ మండల స్థాయి పోటీలను శుక్రవారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వేణుమాధవ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంగ్లీష్ ఒలంపియాడ్లో మొదటి బహుమతి పొన్నం వినయ్ 8 వ తరగతి,జెడ్పిహెచ్ఎస్ ముప్పారం కలాన్,రెండవ బహుమతి రొయ్యల బద్రీనాథ్ 9 వ తరగతి జెడ్పిహెచ్ఎస్ దంతాలపల్లి,ఎలోక్యూషన్ కాంపిటీషన్లో మొదటి బహుమతి మోటం తిరుమలేష్ 8వ తరగతి జెడ్పిహెచ్ఎస్ దాట్ల, రెండవ బహుమతి కుంభం వర్ష 9 వ తరగతి జడ్పిహెచ్ఎస్ దంతాలపల్లి గెలుపొందినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు.గెలిచిన విద్యార్థులకు ఎంఈవో శ్రీలత చేతుల మీదుగా ప్రశంసా పత్రంతో పాటు బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో మండల ఎల్టా కన్వీనర్,సురేష్ కుమార్,కో కన్వీనర్ కొంపెల్లి రామయ్య,ఆంగ్ల ఉపాధ్యాయులు వెంకన్న, సురేందర్ గుప్త, హరిబాబు,రామ్మూర్తి ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### నూతన క్యాలెండర్ డైరీ ఆవిష్కరించిన

### డిటిఎఫ్ మండల శాఖ

### ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో డిటిఎఫ్

### ప్రముఖపాత్ర పోషిస్తుంది

### డి టి ఎఫ్ మండలఅధ్యక్షులు రాజు



నెల్లికుదురుజనవరి 3 మేజర్ న్యూస్(సూర్య) ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో డిటిఎఫ్ ప్రముఖ పాత్ర పోషిస్తుందనిడి టి ఎఫ్ మండల శాఖ అధ్యక్షులుమండల రాజు అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోనిజడ్పీహెచ్ఎస్ పాఠశాలలో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ డైరీ నిమండల విద్యాశాఖ అధికారి అంకుడోత్ రాందాస్,ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జలగం శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.అనంతరం డి టి ఎఫ్ మండల అధ్యక్షులు రాజు జిల్లా కౌన్సిలర్ యాదగిరి తో కలిసిమాట్లాడుతూ ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్నబిల్లులను వెంటనే విడుదల చేయాలని,పెండింగ్లో ఉన్న డి ఏ లను వెంటనే ప్రకటించాలనిప్రభుత్వాన్ని కోరారు.విద్యా సంవత్సరం దాదాపుచివరి దశకు వచ్చిన వర్క్ అడ్జస్ట్మెంట్ జరగకపోవడంవలన విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉందని వెంటనేవర్క్ అడ్జస్ట్మెంట్ చేయాలనిమండల విద్యాశాఖ అధికారిని కోరారు.ఈ కార్యక్రమంలోడి టి ఎఫ్ సభ్యులు రవీందర్,రమేష్,రాజశేఖర్, సుధాకర్,అమర్,సంజీవరావు ,పుష్పనీలా తదితరులు పాల్గొన్నారు.

### ఇంగ్లీష్ ఒలంపియాడ్ వక్తృత పోటీలు

### ఎంపీడీవో అనిల్ కుమార్



ధర్మసాగర్ డిసెంబర్ 3 ( మేజర్ న్యూస్)ఇంగ్లీష్ ఒలింపియాడ్ పోటీలు ఇంగ్లీష్ మాట్లాడే అడ్డంకులను అధిగమించడానికి విద్యార్థులను ప్రేరేపిస్తాయని ఎంపీడీవో అనిల్ కుమార్ అన్నారు. జెడ్ పి హెచ్ ఎస్ ఇన్చార్జ్ అడ్మిషన్ ధర్మ ప్రకాష్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన ఈ పోటీలకు ఎంపీడీవో ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. నేటి ప్రపంచీకరణ ప్రపంచంలో అనర్గళంగా ఆంగ్లంలో మాట్లాడటం యొక్క ప్రాముఖ్యతను అనీల్ కుమార్ విద్యార్థులకు వివరించారు.ఇంగ్లీషులో మాట్లాడే అడ్డంకులను అధిగమించి, సమర్థవంతంగా కమ్యూనికేట్ చేయడంలో విశ్వాసాన్ని పెంపొందించుకోవాలని ఆయన విద్యార్థులను ప్రోత్సహించారు."ఇంగ్లీష్ మాట్లాడే సామర్థ్యం కేవలం నైపుణ్యం మాత్రమే కాదు, విద్య, వృత్తి మరియు వ్యక్తిగత వృద్ధిలో అనేక అవకాశాలను అన్‌లాక్ చేయడంలో కీలకం" అని ఎంపీడీవో తెలియజేశారు.మీ భాషా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి క్రమం తప్పకుండా ఇంగ్లీష్ మాట్లాడటం, విస్తృతంగా చదవడం మరియు ఇతరులతో సంభాషణల్లో పాల్గొనాలని నేను మీ అందరినీ కోరుతున్నానని అన్నారు.ఇంగ్లీష్ ఒలింపియాడ్ పోటీలు చదవడం, రాయడం, వినడం మరియు మాట్లాడటంలో విద్యార్థుల భాషా నైపుణ్యాలను అంచనా వేయడానికి ఉద్దేశించబడ్డాయన్నారు. ఈ పోటీల్లో నారాయణగిరి పాఠశాల విద్యార్థి సాత్విక, పెద్దల విద్యార్థి ఆర్యన్, సాయిపేట విద్యార్థి అక్షయ విజేతలుగా నిలువగా భక్తులతో పోటీలో రామ్ చరణ్ అక్షయ, పాషా విజయం న్యాయ నిర్ణయితలుగా వ్యవహరించిన రవీందర్, అరుణ ,పద్మ,ప్రీతిలు తెలియజేశారు.

# ఇంగ్లీష్ ఎల్టా వారి ఒలింపియాడ్ విజేతలు వీరే







కొత్తగూడ జనవరి 03 (మేజర్ న్యూస్ ( సూర్య) ఇంగ్లీష్ లాంగ్వేజ్ అస్సోసియేషన్ మండల స్థాయి ఇంగ్లీష్ ఒలింపియాడ్ మరియు ఉపన్యాస పోటీలను కొత్తగూడ ట్రైబల్ వెల్ఫేర్ స్పోర్ట్స్ స్కూల్ లో నిర్వహించగా ఎలో క్యూషన్ పోటీలో జిల్లా పరిషత్ స్కూల్ విభాగం నుండి పోగుళ్ల పల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ కి చెందిన జి.చెనస్వి,హెచ్ అక్షయ లు ట్రైబల్ వెల్ఫేర్ మరియు గురుకులం విభాగం నుండి ఏ. హాసిని, టి డబ్ల్యూ యు ఆర్ జె సి గాంధీనగర్ ఎ. రుచిత టి డబ్ల్యూ ఆశ్రమ బాలికల హై స్కూల్ లు అలాగే ఇంగ్లీష్ ఓలంపియాడ్ నుండి జిల్లా పరిషత్ నుండి బి నళిన్ ప్రభాత్ జిల్లా పరిషత్ హై స్కూల్ వి. చరణ్ జిల్లా పరిషత్ హై స్కూల్ ఎదుళ్ల పల్లి అలాగే ట్రైబల్ వెల్ఫేర్, గురుకులం విభాగం నుండి టి. తేజశ్విని, ఎ. ప్రతిభ టి డబ్ల్యూ యు ఆర్ జేసి గాంధీనగర్ చెందిన విద్యార్థులు మండల స్థాయిలో గెలుపొంది వీరు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కాబడినరని ఎల్టా మండల కన్వీనర్ నెల్లుట్ల భాస్కర్ మరియు కో కన్వీనర్ డాక్టర్ పులు సం సాంబయ్య లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన విజేతలకు ఎల్టా వారి మెమోంటో, సర్టిఫికెట్ లను కొత్తగూడ ఎం ఈ ఓ గుమ్మడి లక్ష్మీనారాయణ, స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపాల్ సారయ్య చేతుల మీదిగా అందజేసి వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్టా ఫ్యామిలీ మెంబెర్స్ యం డి మస్తాన్, యం రాజ్ కుమార్, వాసం వీరాస్వామి, ఇర్ప రమాదేవి, సోమ్లానాయక్, రేగా పాపారావు, చుంచ కొమ్మాలు పి డి లు పాల్గొన్నారు.

## దేశ మహిళ తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే





### స్త్రీల విద్య వ్యాప్తి కోసం దేశంలో 52 పాఠశాలలో

### ప్రారంభించిన,మహానీయురాలు

### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా మహిళా

### ఉపాధ్యాయ దినోత్సవం

### మహిళలు సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా

### తీసుకోవాలి-ప్రిన్సిపల్ బానోత్ వెంకన్న

కొత్తగూడ జనవరి 03 (మేజర్ న్యూస్ (సూర్య )దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త, స్త్రీల అభ్యుదయం కోసం,స్త్రీలకు చదువుతోనే గుర్తింపు ప్రాధాన్యత లభిస్తుందని దేశానికి చాటిన సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బానోత్ వెంకన్న సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేశారు అనంతరం కళాశాలలో అధ్యాపకురాలుగా పనిచేస్తున్న కుసుమ, సంధ్య మేడం లను శాలువాలతో సత్కరించారు అనంతరం ప్రిన్సిపాల్ బానోత్ వెంకన్న మాట్లాడుతూ స్త్రీలకు చదువుతోనే సాధికారత సాధ్యమని వారి అభివృద్ధికి కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ప్రస్తుత సమాజంలో పురుషులతో పాటు మహిళలు అన్ని రంగాల్లో పోటీపడి రాణిస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. స్త్రీల విద్య వ్యాప్తి కోసం దేశంలో 52 పాఠశాలలను ప్రారంభించడం గొప్ప విషయమన్నారు. అట్టడుగు వర్గాలు, మహిళలకు చదువు, సంపద వంటి సమస్త హక్కులు నిరాకరింపబడిన ఈ దేశంలో ఆనాటి సమాజపు కట్టుబాట్లను బ్రాహ్మణవాద సాంప్రదాయాలను ఆధిపత్య వర్గాలను ధిక్కరించి 1848 బహుజన వర్గాల కోసం పాఠశాలను ప్రారంభించారని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఆమె ఆశయ సాధన కోసం పాటుపడాలని మహిళలోకానికి విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కీర్తి సత్యనారాయణ, కొర్ర పడతయ్య. శ్రీనివాస్,రవి,నాగరాజు,అరుణ్ ప్రభాత్,అశోక్,గౌస్, జనార్ధన్, అధ్యాపకే తర బృందం జానీ మియా,జ్యోతి,శివప్రసాద్, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జెడ్పిహెచ్ఎస్‌లో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు

పర్వతగిరి (జనవరి 3 )సూర్య న్యూస్ సావిత్రిబాయి జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకొని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా స్థానిక జెడ్పిహెచ్ఎస్ పర్వతగిరిలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులందరినీ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి జి. లింగారెడ్డి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని మహిళా ఉపాధ్యాయులంతా బడుగు బలహీన వర్గాల బాలికల విద్య కై కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఉర్స్ శివారు ప్రభుత్వ భూములకు హద్దులు ఏర్పాటు చేయాలి



### సిపిఐ నాయకులుషేక్ బాష్ మియా

వరంగల్ ప్రతినిధి జనవరి3 మేజర్ న్యూస్ (సూర్య)ఖిలా వరంగల్ మండల తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ గడ్డం రమేష్ కు ప్రభుత్వ భూములను కాపాడాలని సిపిఐ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ భాష్ మియా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖిలా వరంగల్ మండలం ఉర్స్ శివారు సర్వే నెంబరు లో 355 గల ప్రభుత్వ భూమి నీ కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూకబ్జాదారులు, వ్యాపారస్తులు కబ్జా చేశారని అన్నారు. కావున ఇట్టి సర్వేనెంబర్ చుట్టుపక్కల ప్రభుత్వ భూమిని సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేసి బోర్డ్ లు ఏర్పాటు చేయాలి కోరారు. ప్రభుత్వ భూముల్లో బోర్డ్ లు ఉండాలని లేనిపక్షంలో ప్రజలను సమికరించి సిపిఐ ఎర్రజెండాలు పాతి పేదలకు పంచుతాం అని అన్నారు. డిప్యూటీ తహసీల్దార్ పై అధికారులకు సమాచారం తెలియచస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు



పర్వతగిరి ( జనవరి 3 )సూర్య న్యూస్పర్వతగిరి మండలం స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో సావిత్రిబాయి పూలే జన్మదినం పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం .. నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్ మౌనిక అధ్యక్ష తన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి జి లింగారెడ్డి మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు పాల్గొన్నారు. ఎంఈఓ జై లింగారెడ్డి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని నేటి మహిళా ఉపాధ్యాయులు బలహీన వర్గాల బాలికల అభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. తర్వాత ఎస్ఓ గకి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బొంపల్లి పరామర్శ





పర్వతగిరి ( జనవరి 3 )సూర్య న్యూస్పర్వతగిరి మండల పరిధిలోని మాల్య తండ గ్రామంలో పాల్త్య రాజారాం మరియు బానోతు సాలి అనారోగ్యంతో మరణించగా శు క్రవారం వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి ప్రగాఢ సానుభూతి కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు దేవేందర్ రావు తెలిపారుఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్యా శ్రీనివాస్ ఉపసర్పంచ్ బానోతు హాము వార్డు మెంబర్లు నరసిమ్మ ఎస్టి సెల్ అధ్యుడు భూక్యా సోమ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూక్యా పంతులు లాలు ఈర్య తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు వద్దని చెప్పినా ఆపేది లేదు..!







### నిబంధనలు పాటించకుండానే పనులు చేస్తున్న యాజమాన్యం

నర్సంపేట, జనవరి 3, మేజర్ న్యూస్ (సూర్య):నర్సంపేట పట్టణంలో అధికారుల మాటలకు లెక్కలేకుండా పోయిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి బలం చేకూరుస్తూ ఇటీవల జరిగిన ఘటన అధికారుల పనితీరుకు నిదర్శనంగా నిలుస్తోంది. నిభందనలుకు కాంక్రీటు తో కప్పేస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీస్ ల తో కాలయాపన చేస్తుంటే యజమానులు ఎంచక్కా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాల చేస్తున్నారు. అధికారులకు పిర్యాదులు అందిన ప్లానింగ్ లో ఉన్న ప్లాన్ తో పనులు మాత్రం జరుగుతున్నాయి. రెండు రోజుల క్రింద నిభందనలు అనుగుణంగా ఉన్న ఒక సామాన్యుడి గోడ తొలగిస్తే ఆ వ్యక్తి పోలీసు స్టేషన్లో టౌన్ ప్లానింగ్ అధికారులపై పిర్యాదు చేశాడు. సామాన్యుడు గోడ గురించి ఫిర్యాదు చేసిన వ్యక్తి నిబంధనలు ఉల్లంఘిస్తే మాత్రం చూసి చూడనట్టు ఉండం లో ఉన్న ప్లాన్ ఏమిటో అర్థం కావడం లేదు పెద వాళ్లకు. ఉన్నవాడికి ఒక రూల్ లేని వాడికి ఒక రూల్ నడుస్తుంది అని పట్టణ ప్రజలు అనుకుంటున్నారు